

## రాష్ట్రంలో మూడురోజులు వానలే

- హెచ్చరించిన ఐఎండీ
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి
- ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం
- ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ


తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 21 సెప్టెంబర్ 2024 | పేజీలు : 20


# ఒకే వేదికపై రేవంత్, కేటీఆర్

- ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సవాళ్లు ఎలా ఉంటాయో ఇంకా చెప్పాల్సిన పనే ఉండదు.
- ఏ విషయం పైనేనా.. వాళ్లిద్దరూ హోరాహోరీగా సవాళ్లు చేసుకుంటుంటారు.
- ఇద్దరూ ఒకే వేదికపై వస్తారా..? ఈ క్రమంలో ఇద్దరూ పలకరించుకుంటారా?



హైదరాబాద్

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. మాటల తూటాలు ఎలా పేలుతాయో మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. వార్ వన్ సైడ్ కాదు.. టూ సైడ్.. అనేలా ఉంటాయి.. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సవాళ్లు ఎలా ఉంటాయో ఇంకా చెప్పాల్సిన పనే ఉండదు.. ప్రస్తుతం వాళ్లిద్దరి మధ్యనే మాటల యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది.. ఏ విషయం పైనేనా.. వాళ్లిద్దరూ హోరాహోరీగా సవాళ్లు చేసుకుంటుంటారు.. ప్రస్తుతం కేటీఆర్, రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఒకరిపై ఒకరు విపరీతమైన భాషలో విరుచుపడుతున్నారు. ప్రతిరోజు ఇద్దరి మధ్య ట్వీట్ల వార్ కూడా నడుస్తుంది. అసెంబ్లీలోనూ అదే కొట్లాట.. రాజకీయంగానే అదే పొట్లాట.. రాజకీయంగా రెండు విభిన్న పార్టీలు రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు.. ఇటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, అటు ప్రతిపక్ష పార్టీ నేతగా కేటీఆర్.. డైలీ ఏదో ఒక విషయంపై స్పందిస్తుంటారు. గతంలో కంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇద్దరి మధ్య తీవ్ర రాజకీయ యుద్ధం నడుస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ఇద్దరూ.. ఒకే వేదికను పంచుకోనున్నారు.ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. అదేంటి..? ఇద్దరూ ఒకే వేదికపై వస్తారా..? ఈ క్రమంలో ఇద్దరూ పలకరించుకుంటారా? ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటారా? అనేది అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.. అయితే.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసిఆర్ ఆసుపత్రిలో ఉండగా వెళ్లి పరామర్శించారు. ఆ సందర్భంలో కేటీఆర్ స్వయంగా ఆసుపత్రిలో దగ్గరుండి తీసుకెళ్లారు. ఇద్దరు ఆప్యాయంగానే మాట్లాడుకున్నారు. కానీ అప్పటికి ఇప్పటికీ పరిస్థితి వేరు.. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష పార్టీ సీపీఎం నిర్వహించే సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో ఇద్దరూ వేదికపై కనిపించనున్నారు.సెప్టెంబర్ 21న వామపక్ష దిగ్గజం, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ సీతారాం ఏచూరి సంస్మరణ సభ ఉంది. ఆయన తెలుగు వ్యక్తి కావడంతో హైదరాబాదులో ఆ పార్టీ సంస్మరణ సభను ఏర్పాటు - మిగతా2లో

# అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు




- నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచన
- పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు

హైదరాబాద్

రేషన్ కార్డులు జారీకి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు చర్చించారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో - మిగతా2లో

# అంగన్వాడీల ద్వారా చిన్నారులకు మనోవికాసం

**కరీంనగర్ :** ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం సభ, పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో భాగంగా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీలో చక్కటి భోధన ఉంటుందని, అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన ఉండాలనే ఉద్దేశంతో



ప్రతి గ్రామంలో శుక్రవారం శుభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని ఆదేశించారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న శుక్రవారం సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చేసిన కలెక్టర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రవి, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, సిడిపిఓ సుగుణ, తహసిల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.

## 15 ఏళ్ల వాహనాలు దాటితే...

# వాహనాలు ఇక స్క్రాపే

**హైదరాబాద్ :** తెలంగాణలో 15ఏళ్లు దాటిన వాహనాలను తక్కు కింద మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. విపరీతమైన వాయు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం 15 ఏళ్లు దాటిన వాహనాలు తెలంగాణ 30 లక్షలకుపైగా ఉన్నాయి. అందులో ఒక్క గ్రేటర్ హైదరాబాద్ నుంచే 15 ఏళ్లు నిండిన 20 లక్షల వాహనాలు ఉన్నాయి. వాటిలో 17 లక్షల బైకులు, 3.5 లక్షల కార్లతో పాటు లక్ష గూడ్స్ క్యారేజీలు, 20,000 ఆటోలు ఉన్నాయి,2025, జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రమాదకరమైన మరియు కాలుష్యకారక వాహనాలను స్క్రాప్‌కు పంపాలని నిర్ణయించింది. 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాలు.... అవసరమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఫెయిల్ అయితే... ఆ వాహనాలకు ఇకపై రిజిస్ట్రేషన్ చేయరు. రోడ్లపై తిరిగేందుకు ఆ వాహనాలకు అనుమతి ఉండదు. వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో పాసయితే... గ్రీన్ ట్యాక్స్ చెల్లించి... మూడు నుంచి ఐదేళ్లు అదనంగా నడుపుకోవచ్చు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన వాహనాలు మాత్రం స్క్రాప్‌కే. అలా కాదని... ఆ వాహనాలను రోడ్డెక్కిస్తే... అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు.తెలంగాణలో ప్రస్తుతం 15ఏళ్లు పైబడిన వాహనాలు 30లక్షలకుపైగా ఉన్నాయి. అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 20లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయి. వాటిలో 15 లక్షలు బైక్‌లు కాగా.. మూడున్నర లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20వేల ఆటో రిక్షాలు ఉన్నాయి. రవాణా శాఖ ఇప్పటికే స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసి... ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రస్తుతం ఢిల్లీలో మాత్రమే 15ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడంలేదు. అయితే.. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌తో పాటు అనే రాష్ట్రాలు తెలంగాణ తరహాలోనే త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నాయి. దాదాపు వెయ్యి ఆర్టీసీ బస్సులు స్క్రాప్‌కు వెళ్లాల్సిన కేటగరిలో ఉన్నాయి. అంతేకాదు... దాదాపు 2వేల స్కూల్ బస్సులు కూడా 15ఏళ్లు పైబడినవే. అందుకే..



తెలంగాణ ప్రభుత్వం పాత వాహనాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించేందుకు పన్ను రాయితీని పరిశీలిస్తోంది. పాత వాహనాలు తక్కుకు ఇచ్చేసి.. కొత్త వాహనాలను కొనుగోలు చేసే క్రమంలో... మోటారు వాహనాల పన్నుపై 10 శాతం నుంచి 15 శాతం వరకు రాయితీని అందించాలని కూడా భావిస్తోంది తెలంగాణ ప్రభుత్వం.స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను ఇప్పటికే సమర్పించామని... రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆమోదించే అవకాశం ఉందని అంటోంది రవాణా శాఖ. ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత... ఈ విధానం అమల్లోకి వస్తుందని. వాహన స్క్రాపింగ్ ప్రారంభమవుతుందని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు చెప్తున్నారు. వాహనాల స్క్రాపింగ్ కోసం ఇప్పటికే మూడు కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. కాలుష్య కారకమైన వాహనాలను, రోడ్డుపై నడిపేందుకు అర్హత లేని వాహనాలను తొలగించడమే తమ లక్ష్యమని అంటున్నారు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు.ప్రభుత్వ శాఖలోని 15ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సున వాహనాలకు సంబంధించి ఖీం శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ ఆటో, మోటర్ వెల్ఫేర్ యూనియన్ డిమాండ్ చేస్తోంది. జీహెచ్ఎంసీలో ఆటో టిప్పర్లు, అంబులెన్సులు, ఫైరింజన్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రభుత్వ వాహనాలు పొగను వెదజల్లుతూ రోడ్లపై తిరుగుతు న్నాయి. 15ఏళ్ల దాటిన ప్రైవేట్ వాహనాలను రద్దు చేసినట్టే... ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్‌కు పంపాలని కోరుతు న్నారు. 15ఏళ్లు దాటిన వాహనాలతో రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రిత్వ శాఖ చెప్తోంది. 2022లో... 15 ఏళ్లు దాటిన వాహనాల వల్ల... రాష్ట్రంలో 1306 ప్రమాదాలు జరిగాయని తెలిపింది. ఆ ప్రమాదాల్లో 418 మంది మరణించగా... 1100 మందికిపైగా గాయపడ్డారని నివేదిక ఇచ్చింది. పాత ఆటోమొబైల్స్.. ముఖ్యంగా 15ఏళ్లు పైబడిన వాహనాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుంటాయని రోడ్ సేఫ్టీ అధికారులు చెప్తున్నారు. బ్రేక్ ఫెయిలవడం వంటివి ఎక్కువగా జరుగుతా యంటున్నారు. అంతేకాదు క్లచ్‌లు కూడా గట్టిగా మారతా యి, గేర్లు మార్చడం కష్టంగా మారుతుంది. అలాంటప్పుడు... వాహనం ఆగిపోతుంది. లేదా వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కనుక... వీలైనంత వరకు కాలం చెల్లిన వాహనాలు నడకపకపోవడమే ఉత్తమం అంటున్నారు రోడ్ సేఫ్టీ నిపుణులు.

## ఒకే వేదికపై రేవంత్, కేటీఆర్

-మొదటిపేజీ తరువాయి

చేసింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇటు సీఎం రేవంత్ రెడ్డిని అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరినీ ఆహ్వానించారు. రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. సీతారాం ఏచూరి గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇద్దరు కచ్చితంగా హాజరయ్యే అవకాశం ఉంది. ఒకే వేదికపై ఇద్దరు రాజకీయ బద్ధ శత్రువులు కూర్చోనున్నారు. సమావేశం ఏదైనా ఇద్దరు ఒకరినొకరు ఎలా పలకరించుకుంటారు అనేది ఇప్పుడు అందరిలో ఆసక్తి నెలకొంది.

## అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. చాలా రోజులుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్త కార్డుల జారీ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కొద్దిరోజులుగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి అధ్యయనం చేస్తోంది. ఇటీవలనే సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన నిబంధనలు, విధి విధానాలపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటించింది. కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కొత్త రేషన్‌కార్డులు, హెల్త్ కార్డులు విడివిడిగా అందిస్తామని వెల్లడించారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై తుది ప్రక్రియ నెలాఖరులోగా పూర్తి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు. వైట్ రేషన్ కార్డులకు ఎవరు అర్హులనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి నిబంధనలు ఎలా ఉండాలని రాజకీయ పార్టీలకు లేఖ రాశామన్నారు. కొన్ని పార్టీలు సూచనలు చేశాయన్నారు. ఇలా వచ్చిన సూచనలపై సమావేశంలో చర్చించామన్నారు. తెలంగాణలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం రేషన్ కార్డులపై ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కేవలం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చిందన్నారు. అవి కూడా ఉప ఎన్నికలు వచ్చిన నియోజకవర్గాల్లో ఇచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. సెప్టెంబర్ 21వ తేదీన మరోసారి కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉంటుందన్నారు. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నీ ఎర్రగడ్డ పిచ్చి హాస్పిటల్ కి పంపాలి

**-అతని మానసిక స్థితి బాగాలేదు**
**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**




సెప్టెంబరు20 (ప్రజాజ్యోతి): కొమురవెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం మాట్లాడారు కొమ్మూరి ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సొంత పార్టీ పార్టీ కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. ఇటీవల జన గామ కలెక్టర్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సంఘటన జరిగిందని చెప్పారు, కొమరవెల్లి మల్లన్న ఆలయ ఉత్సవ కమిటీ కార్యక్రమం, చేర్యాల మార్కెట్ కమిటీ ప్రమాణం శ్రీకారం కార్యక్రమాలలో పాల్గొన్నారు అని అన్నారు. ఆయన మానసిక స్థితిని కార్యకర్తలు కుటుంబ సభ్యులు పట్టించుకోవాలి అని అన్నారు. ఓడిపోయిన తర్వాత కార్యకర్తలు ప్రజలు నాయకులు మీరు నాకు ఓట్లు వేయలేదని పోయిన వాళ్లపై ఆగ్రహం చేస్తున్నారని చెప్పారు ఓడిపోయిన కొమ్మూరి నాయకులు, ప్రజలను ఓట్లేయించలేదని అనడం సరికాదని అధికారిక అనధికారిక కార్యక్రమాలు ఏవో తెలుస్తలేవు చెప్పారు. గతంలో చేర్యాల జేఏసీలో ఉన్నాడని అతడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రెవెన్యూ డివిజన్, కోర్టు ఏర్పాటు విషయాలపై నిర్లక్ష్యం చేస్తూ రెవెన్యూ డివిజన్ కు అడ్డుపడుతుండని తెలిపారు. ఇలా చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బంది అయితదని వెంటనే దవాఖానాలో చూపియ్యాలి కొమ్మూరి ఈ ప్రాంతంలో అనేక భూములు కొనుగోలు చేశాడు అందులో ఫామ్ హౌస్ లు కట్టాడు. వాటిపై విచారణ చేయాలి అని అన్నాడు. ఫామ్ హౌస్లలో అనైతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి అని వాటిపై వివరణ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఏ కోణం నుంచి చూసినా ఆయన పరిస్థితి బాగాలేదు. ఆయన మీద చర్యలు తీసుకోవాలే ఆయనను హాస్పిటల్లో చూపెట్టాలే మానసిక వైద్యుల తోటి ట్రీట్మెంట్ ఇప్పించాలే చేర్యాలలో ఏడెకరాల ఒక గుంట భూదాన భూమి ఆక్రమణ చేసిండు దానిమీద చర్యలు చేపట్టాలి, చేర్యాలలో కట్టిన ఇల్లు హైడ్రా కిందికి వస్తది దానిని బుల్డోజర్లు పెట్టి కుల కొట్టాలి. కాలువ భూమిలో దబ్బులు తీసుకొని ఇల్లు నిర్మాణం చేసిండు ఇవన్నీటిపై విచారణ చేపట్టాలని లేకుంటే సిపిఎం పార్టీ ఆందోళన చేపదుతుందని హెచ్చరిక జారీ చేసిండు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అత్తిని శారద దాసరి ప్రశాంత్ మండల నాయకులు తేలు ఇస్తారి, బోయిని మల్లేశం కర్రోళ్ల ఎల్లయ్య ఆరుట్ల రవీందర్ రాజేశ్వర్ నూకల శ్రీనివాస్ తాడూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు యంగ్ ఓరేటర్స్ క్లబ్ వర్క్ షాప్

**- పాల్గోన్న వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకా దేవి**



పరిగి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి): విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకా దేవి అన్నారు. యంగ్ ఓరిటర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం పరిగి కేంద్రంలోని జిల్లా పరిషత్ (బాలికల )ఉన్నత పాఠశాల-పరిగిలో రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న వర్క్ షాపును సందర్శించి ప్రభుత్వ పాఠశాలల్లోని ఏ విధంగా నైపుణ్యాలను పెంచడానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మాతృభాషతోపాటు ఆంగ్లంలో కూడా మాట్లాడగలుగుతామని విశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు. వారంలో 2 రోజులు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యం పై ప్రత్యేక తరగతులు తీసుకోవాలని, ఎలాంటి భయం లేకుండా ఇంగ్లీషులో మాట్లాడేవిధంగా శిక్షణ ఇవ్వాలని ఆమె తెలిపారు. ఓరేటార్స్ క్లబ్ నిర్వహిస్తున్న వర్క్ షాపు ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి ఏఎమ్ఓ రామ్ మస్తాన్, మండల విద్యాధికారి హరిశ్చంద్ర, మండల నోడల్ ఆఫీసర్ గోపాల్, మండల ట్రైనింగ్ రిసార్స్ పరన్స్ మొయిజ్ ఖాన్, రాజేష్, సంధ్యారాణి, వీణ, స్వప్న అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవాబుపేట్ జూనియర్ కాలేజ్ ని తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ అధికారి ఎన్ శంకర్



నవాబుపేట్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) నవాబు పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ అధికారి ఎన్ శంకర్ నాయక్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తన లక్షన సాధన కోసం మరియు జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే నిరంతరం కృషి చేసి పట్టుదలతో ముందడుగు వేయాలన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు పట్టుదల ఉంటే మనిషి అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు సులువుగా ఉంటుందన్నారు. కాబట్టి విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో పట్టు విడవకుండా లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. కళాశాలలో విద్య బోధన అందించేందుకు అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారు కాబట్టి వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. డి ఐ ఈ ఓ శంకర్ నాయక్ ను కళాశాల ప్రిన్సిపాల్ సురేష్వర్ స్వామి మరియు సిబ్బంది శాలువాతో సన్మానించారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో సమావేశమై వారికి తగిన సూచనలు అందించారు. మరియు కళాశాల నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, నరేష్, రమేష్, శ్రీనాథ్, వెంకటయ్య, ఉషారాణి, రవీంద్ర నాయక్, కరుణాకర్, జూనియర్ అసిస్టెంట్ సందీప్, రికార్డ్ అసిస్టెంట్ కీర్తి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**-స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ తిరుపతి**
**-పాల్గొన్న కౌన్సిలర్ నాగరాజు**



అందోలు, సెప్టెంబరు20 (ప్రజాజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని మున్సిపల్ కమీషనర్ తిరుపతి అన్నారు. అందోల్ - జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్తను వేరు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ తిరుపతి మాట్లాడుతూ గృహ నిర్వహణలో కీలక పాత్ర పోషించే మహిళలు ఇంట్లో ప్రతి నిత్యం ఏర్పడే చెత్త నిర్వహణ బాధ్యత కూడా తీసుకోవాలని, తడి పొడి చెత్తను వేరు చేయడం, దానిని చెత్త సేకరించే మున్సిపాలిటీ సిబ్బందికి అందజేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం భాద్యతగా భావించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని శుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంలో అందరూ భాగమవ్వాలని కోరారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాగరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, ఆర్ఐ నారాయణ, మాజీ కౌన్సిలర్ శరత్, మహిళలు, పట్టణ యువత, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత పరిమాణాలను రేకులను వాడాలి



కొడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 20 ధృడత్వం నాణ్యత విశాఖ ఇండస్ట్రీ రేకులు ఎంతో మేటి అని మేనేజర్ సతీష్ రెడ్డి అన్నారు శుక్రవారం కార్పెంటర్ మేస్త్రీలకు అవగాహన సదస్సు కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా పౌల్ట్రీ నిర్మాణ లకు షెడ్ల నిర్మాణానికి విశాఖ ఇండస్ట్రీ రేకులు ధృఢత్వం నాణ్యత పరిమాణాలతో కూడుకొని ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నందిని ట్రేడర్స్ యజమాని రాగుల భూమయ్య మేస్త్రీలు జావిద్ లింగం కిషన్ ఏగొండ దుర్గయ్య యూసుఫ్ ఏసు కార్పెంటర్ స్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ ప్రణాళికలు సిద్ధం చేయాలి

**-జిల్లా అభివృద్ధి అధికారి చిన్న ఓబులేష్**



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 20 సెప్టెంబర్:**
ఉపాధి హామీలోపని చేసే కుటుంబాలకు ప్రతిరోజు పని కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి చిన్న ఓబులేష్ అన్నారు.శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీలు తయారు చేసే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిచారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రణాళిక తయారీ,గ్రామంలో ఉపాధి పథకంలో పనిచేసే ప్రతి కుటుంబానికి పని కల్పించేందుకు కావలసిన పనులు,గ్రామానికి మరియు గ్రామ రైతులకు ఉపయోగ పనులు గుర్తించే విధానాన్ని శిక్షణలో వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి కోటేశ్వర్,శిక్షకులు అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్,చంద్ర సిద్ధార్థ,రాజేశ్వరి,రాజేష్ కుమార్, మోహన్ కృష్ణ,క్రాంతి నాగర్ కర్నూల్ కొల్లాపూర్ మండలాల ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు



**కేశంపేట సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి)**
విద్యార్థులకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన చిత్రలేఖన పోటీలు కేశంపేట మండల పరిధిలోని వేముల కొత్తపేట అనంతపూర్ విద్యార్థులకు స్వచ్ఛత మీద వ్యాసరచన పోటీలు మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు ఈ పోటీలకు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఎంఈఓ మనోహర్ ఎం పి ఓ కృష్ణయ్య ఆయా పాఠశాలలోనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పంచాయతీ కార్యదర్శి లు పాల్గొనారు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బహుమతులు ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఎంపీవో కృష్ణయ్య ఎంఈఓ మనోహర్ చేతుల మీదుగా పోటీల్లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పంచాయితీ కార్యదర్శి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

**-రిజర్వాయర్ పనులకు ఇరిగేషన్ శాఖకు అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి**
**- గణపసముద్రం రిజర్వాయర్ కు సేకరించాల్సిన స్థలానికి అవార్డు పాస్ చేయాలి**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలు, రిజర్వాయర్ పనులకు ఇరిగేషన్ శాఖకు అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకు అమలు అయ్యింది అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. బండరాయిపాకుల, కానాయపల్లి పునరావాస కేంద్రాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాలకు తరలించడానికి అవసరమైన స్థలాన్ని సేకరించి లబ్ధిదారులకు కేటాయించాలని సూచించారు. గణపసముద్రం రిజర్వాయర్ కు సేకరించాల్సిన స్థలానికి అవార్డు పాస్ చేయాలని సూచించారు. తెల్లారాళ్ళ పల్లి, బొల్లారం, శాపూర్, మామిడిమాడా, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పెగ్మార్క్ చేసిన భూమికి త్వరగా అవార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు. వనపర్తి పట్టణ బాహ్య వలయం రోడ్డుకు అవసరమైన భూసేకరణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా పి.ఎన్. పాస్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, ఇరిగేషన్ ఎస్. ఈ కేశవరావు, ఈ. ఈ మధుసూదన్, డి. ఈ లు, తహసిల్దార్ కిషన్ నాయక్, ఏ .డి. సర్వే ల్యాండ్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- యం డబ్ల్యూ ఈ యూ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు**



**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు అనుబంధం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో వనపర్తి మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నా సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ పి .మహేష్ కు రాష్ట్ర వ్యాప్త డిమాండ్లు 12 వాటితో కూడిన ఒక వినతిపత్రం వనపర్తి మున్సిపల్ స్థానిక కార్మికుల సమస్యలు ఒక వినతిపత్రం వేరువేరుగా అందజేశారు. వనపర్తి మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీ లోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వనపర్తి లో ఈ ఎస్ ఐ దవాఖానా వెంటనే ప్రారంభించాలని 60 సంవత్సరాలు దాటిన వారి పిల్లల పేర్లు వెంటనే నమోదు చేసుకోవాలని, వాహనాలన్నిటికీ ఇన్సూరెన్స్ కట్టాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే మున్సిపాలిటీ అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, చైర్మన్ మాట్లాడుతూ.. వెంటనే వాహనాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని, బట్టలు చెప్పులు నూనెలు పనిముట్లు వెంటనే చెల్లిస్తామని, 60 ఏళ్లు దాటిన వారి పేర్లు వారి పిల్లలను పేర్లను వెంటనే నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రయ్య, సానిటరీ వర్కర్స్ పట్టణ గౌరవాధ్యక్షులు గడ్డం కురుమయ్య, సానిటరీ అధ్యక్షులు లాల్, కార్యదర్శి గోపాల్ ,వాటర్ వర్కర్స్ అధ్యక్షులు నరేష్ గౌడ్, కార్యదర్శి శాంతయ్య , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, నాయకులు బాలు, వెంకటమ్మ, శాంతమ్మ, సురేందర్, మూర్తి ,రాములు, సుజాత, గోపాలమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యశ్రీ కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేసి సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలి

**- ఆరోగ్య శ్రీ సిబ్బందిని కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలి**
**- అంబేద్కర్ చౌక్ లో ప్లాకార్డులు పట్టుకొని నిరసన తెలిపిన ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్**

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌకులో ప్లాకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సెప్టెంబర్ 18 నుండి ఆరోగ్య శ్రీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా వనపర్తిలో ఆరోగ్యశ్రీ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఆరోగ్య మిత్రులకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలనీ, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనం 22, 750 రూపాయలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే పిఆర్సిలో కనీస వేతనం 35వేలతో పాటు టీఏ,డీఏ సౌకర్యం కల్పించాలని, షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, 16 సంవత్సరాల నుండి పీహెచ్సీల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రులకు తిరిగి



పి.హెచ్.సి లో నియమించాలి. ఆరోగ్యశ్రీ కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్య శ్రీ ఉద్యోగికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ధర్మ, కృష్ణ, రమాదేవి, అంజనమ్మ మధు తదితర ఆరోగ్య మిత్రులు పాల్గొన్నారు.

# శుద్ధమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్**



**వనపర్తి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
శుద్ధమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితా ప్రచురణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి ద్వారా గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించి అన్ని గ్రామ పంచాయతీల్లో ఉంచడం జరిగిందని, ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితా చూసుకొని ఏమైనా ఫిర్యాదులు ఉంటే లిఖిత పూర్వకంగా ఇవ్వాలని సూచించారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేరు వేరు పోలింగ్ బూత్ కు ఓట్లు ఉండటం, లేదా మరణించిన, బదిలీ అయిన వారి ఓట్ల తొలగింపు, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి సమస్యలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని సూచించారు. రేపు సాయంత్రం లోపు ఫిర్యాదులు స్వీకరణ ఉంటుందని, సెప్టెంబర్ 26 వరకు అన్ని ఫిర్యాదులు పరిష్కరించి సెప్టెంబర్ 28 న తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల నుండి దరఖాస్తులు, మరణించిన ఓటర్ల పేర్లు సేకరించడం జరుగుతుందన్నారు. వనపర్తి పట్టణంలో ఇప్పటి వరకు 820 మంది మరణించిన ఓటర్ల పేర్లు సేకరించడం జరిగిందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం అప్పుడు 4,5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల జాబితా తీసుకొని వారిని ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 5 పోలింగ్ స్టేషన్ల స్థల మార్పిడి చేయడం జరుగుతుందనీ, పేరు మార్పిడి 8 పోలింగ్ స్టేషన్లు, కొత్తగా 20 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. దేవరకద్ర, ఆత్మకూరు, అమరచింత ప్రాంతంలో 10 కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయడం జరిగిందని ఇంకా ఏమైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని సమస్యలు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని చోట్ల డబుల్ ఓట్లు ఉన్నాయని అదేవిధంగా చనిపోయిన ఓటర్ల పేర్లు సైతం కొన్ని తొలగించాల్సి ఉందన్నారు. పని భారం వల్ల బూత్ లెవల్ అధికారులు ఓటర్ల జాబితా పై సరిగ్గా పనిచేయడం లేదని ఆరోపించారు. స్పందించిన అదనపు కలెక్టర్ ఫిర్యాదులు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని, అన్ని ఫిర్యాదులను పరిష్కరించి శుద్ధమైన ఓటరు జాబితా రూపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఆర్డీఓ ఎస్. పద్మావతి, డి.పి. ఒ సురేష్, తహసిల్దార్ కిషన్ నాయక్, చాంద్ పాషా, డి.ఎల్. పి.ఒ రఘునాథ్, పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుండి వేనాచారి, యం.రాజేందర్ ప్రసాద్, బి.ఆర్.ఎస్. నుండి సయాద్ జమీతుల్ల, సి.పి.యం నుండి జబ్బార్, బి.జె.పి నుండి బి. కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జేఎంసి బీజేవైఎం అధ్యక్షుడిగా సందీప్ ముదిరాజ్

**కాప్రా జవహర్ నగర్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు కమలాకర్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి , మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి సూచన మేరకు జవహర్ నగర్ నూతన బీజేవైఎం అధ్యక్షునిగా సందీప్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సందీప్ ముదిరాజు ఎన్నుకొని, నియామక పత్రాన్ని అందజేసారు. బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను అప్పగిస్తున్నందుకు నేను నా శక్తికి మించి పార్టీ ఎదుగుదలకు పనిచేస్తానని అలాగే పార్టీ విలువలకు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, జిల్లా కార్యదర్శి కూర పుణ్య రాజు మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్తా, రాంబాబు, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగారావు, బిజెపి నాయకులు యాదగిరి, నవీన్, రాకేష్, శివ యాదవ్, శ్రీకాంత్, దుర్గేష్, సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భాష గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలి



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 20 సెప్టెంబర్:**
బంజారా భాష గోర్ బోలి ని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో షెడ్యూల్లో చేర్చాలని లంబాడాహక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో శుక్రవారం లంబాడ హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో గోర్బోలిని మాట్లాడే 14 కోట్ల బంజారా భాష గోర్ బోలిని రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ మ్యానుఫెస్టోలో 16 రకాల వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కరిగే సమక్షంలో చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించారని కాంగ్రెస్ పార్టీని నమ్మి గిరిజనులు ఘననీయంగా ఉన్న 45 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించిందన్నారు.తొమ్మిది నెలలు కావస్తున్న గిరిజన హామీ ఎప్పుడు అమలు చేస్తారో అని ఆశతో గిరిజను ఎదురుచూస్తున్నారని,గిరిజన శాఖ మంత్రిని ఇప్పటివరకు నియమించక పోవడం తో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు.ముఖ్యమంత్రి వద్దనే గిరిజన శాఖ ఉండటం వల్ల గిరిజనులు,గిరిజన సంఘాల వారు కలవలేని పరిస్థితి నెలకొని ఉందని గిరిజన ప్రిన్సిపాల్ కార్యదర్శి కమిషన్ గా వ్యవహరిస్తూ ద్వంద బాధ్యతలు స్వీకరిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి డాక్టర్ తేజ నాయక్ కు ఎమ్మెల్సీ ఇచ్చి గిరిజన శాఖ మంత్రిగా నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్ని కృష్ణ నాయక్, ఇస్లావత్ చందర్ నాయక్,ఆమ్ గోట్ లక్ష్మణ్ నాయక్,మాన్య నాయక్,కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయండి

**- డిప్యూటీ డిఎంహెచ్వో కు వినతిపత్రం అందజేసిన కందాడ మాజీ ఉపసర్పంచ్ గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్**



**చేవెళ్ల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**
కందవాడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని శుక్రవారం కందవాడ మాజీ ఉపసర్పంచ్ గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ దామోదర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చేవెళ్ల మండల కేంద్రంలో ఒకే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆలూరు గ్రామంలో ఉందని కందవాడ చుట్టుపక్కల గ్రామాల వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడానికి బాలింతలు గర్భిణీ స్త్రీలు పెద్దమనుషులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి సరైన సమయంలో వైద్యం అందక చాలా అవస్థలు పడుతున్నారన్నారు. కందవాడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తే గుండాల, లక్ష్మీగూడ సాయి రెడ్డి గూడా నారాయణదాసు గూడ మల్లారెడ్డి గూడా ఎర్రని కొట్టాల పలుగుట్ట గ్రామాలలో ఉన్న ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ప్రజల సౌకర్యార్థం ఎంపీ,స్థానిక ఎమ్మెల్యే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మా గ్రామ చుట్టుపక్కల గ్రామాల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కందవాడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ,శివలీల, బిజెపి మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, శంకర్ సింగ్, నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## తాలూకా రెడ్డి సేవా సమితి అధ్యక్షులు శేఖర్ రెడ్డి 50వేల116 రూపాయలు విరాళం గ్రామ అభివృద్ధికి

(ప్రజా జ్యోతి సెప్టెంబర్20/ తలకొండపల్లి)



తలకొండపల్లి మండల పరిధి రాంపూర్ గ్రామానికి రెడ్డి సేవా సమితి భావన నిర్మాణానికి 50వేల116 రూపాయలు విరాళం. తన వంతు సహకారంగా అందజేశారు అలాగే తదితర రాంపూర్ గ్రామానికి నా వంతు సహకారం ఎప్పుడూ ఎల్లవేళలా ఉంటుందని నూతనంగా నిర్మించిన రెడ్డి సేవా సమితి భవనానికి తాలూకా రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు పసుల శేఖర్ రెడ్డి 50వేల 116రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా రాంపూర్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు చిన్న హరి మోహన్ రెడ్డి రెడ్డి సేవా సమితి సభ్యులు శేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్ట్ ను సద్వినియోగం చేసుకోగలరు మాజీ ఉప సర్పంచ్ అజీజ్



(ప్రజా జ్యోతి సెప్టెంబర్20/ తలకొండపల్లి)

లితలకొండపల్లి మండల గ్రామాల ప్రజలకు మీ యొక్క గ్రామ పంచాయతి లలో ఓటర్ల జాబితా ఇప్పటికే మీ గ్రామపంచాయతిలో ముసాయిదా ఓటర్ల జాబితాను మీ పంచాయతీ కార్యదర్శి వార్డుల వారీగా ఉంచినారు. అట్టి ఓటర్ల జాబితాను పరిశీలించి ఏమైనా తప్పులు. ఒప్పులు. ఉన్నచో పరిశీలించి శనివారం నాడు పంచాయతీ కార్యదర్శికి.. లేదా. బిఎల్ఓ కు ఇవ్వగలరు పరిశీలన చెయ్యాల్సిన అంశాలు ఒక కుటుంబానికి చెందిన అన్ని ఓట్లు ఆ కుటుంబం నివాసం ఉండే వార్డులోనే ఉన్నాయా లేవా ఇప్పుడు ప్రకటించిన ఓటరు లిస్టు మ్మెల్యే ఎన్నికలది దీని తరువాత ఎంపీ ఎన్నికల్లో కొంతమందికి ఓటు వచ్చింది వాళ్ళు ఎవరైనా ఉంటే వాళ్ళ వివరాలు. వార్డు వారీగా ఇప్పుడు గ్రామంలో ఉండి గత ఓటర్ లిస్టు లో పేరుండి. ఈ లిస్టు లో పొరపాటున రాని వాళ్ళు ఉంటే వార్డు వారీగా వాళ్ళ వివరాలు పై విధంగా పరిశీలన చేసి 21 శనివారం నాడు మీ కార్యదర్శి లేదా బిఎల్ ఓ కు అందచేయగలరు ఎం.ఏ.అజీజ్ వేల్జాల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు

# బిజెపి పార్టీ అధికారంలోని ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది

**-బిజెపి సభ్యత్వం ఇంచార్జ్ మాచన్న నరేందర్ రెడ్డి**




కల్వకుర్తి సెప్టెంబర్20( ప్రజా జ్యోతి):

బిజెపి పార్టీ అధికారంలో ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని బిజెపి సభ్యత్వ ఇన్చార్జి నరేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కల్వకుర్తి నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్చార్జిలు మండల అధ్యక్షులు ముఖ్య నాయకుల సమావేశం కల్వకుర్తి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యత్వ నమోదు జిల్లా ఇంచార్జ్ మాచన్నగారి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదులో యువత స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఆశాభావంతో ప్రజలు స్వచ్ఛందంగా బిజెపిలో సభ్యత్వం తీసుకుంటున్నారని. నరేంద్ర మోడీ చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులు బిజెపి జిల్లా సభ్యత్వం స్వీకరించాలని కోరారు, పార్టీ సూచన మేరకు ఇంటింటికి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని ప్రతి బూతులో రెండు వందల చేయించుటకు శక్తి కేంద్ర ఇన్చార్జిలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో సభ్యత్వం నమోదు కన్వీనర్ నీరుకంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు బ్దొ నరసింహ, రూరల్ అధ్యక్షుడు సురేందర్ గౌడ్, బిజెపి నాయకులు బండేలా రాంచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, నిరంజన్ గౌడ్, గోరేటి నరసింహ దండు శీను నరేడ్ల శేఖర్ రెడ్డి రాంభూపాల్ రెడ్డి మట్ట వెంకటేష్ గౌడ్ యాదగిరి, సాయి లాల్, రామ్ రెడ్డి, శ్రీధర్ బాబి నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై మాజీ సర్పంచ్ ఎల్లయ్య మృతి

**-మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే జి.జైపాల్ యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు**



కల్వకుర్తి సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి ):

సాయంత్రం పొద్దు పోయే వరకు అందరితో కలుపుకోలుగా ఉంటూ నవ్వించిన ఆ మాజీ సర్పంచ్ తాను గ్రామస్తులతో చివరి నవ్వు అవుతుందని ఊహించలేకపోయాడు... రాత్రి భార్య బిడ్డలతో కలిసి చేసిన భోజనం చివరిదైంది... ట్రాన్స్ఫార్మర్ దించాలంటూ పిలిచిన పిలుపు యామపశంగా మారింది... విద్యుత్ షాక్ రూపంలో మృత్యువు ఆ సర్పంచ్ ను కబలించింది.... వివరాల్లోకి వెళ్తే కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కల్కుర్తి మండలం రుక్కలపల్లి గ్రామ మాజీ తాజా సర్పంచ్ మీరేపాకుల ఎల్లయ్య 47 గురువారం రాత్రి వేపూరులోని తాను కౌలుకు తీసుకున్న వ్యవసాయ పొలంలో 15 కెవి ట్రాన్స్ఫార్మర్ స్నేహితులతో కలిసి ఆటోలో నుంచి దిమ్మెపై పెడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. పక్కనే ఉన్న మరో ట్రాన్స్ఫార్మర్ ను ఏపీ స్విచ్ బంద్ చేసిన ఇండక్షన్ రావడంతో ఎడమ చేయికి తాకి అక్కడికక్కడే పడిపోయాడు వెంటనే అదే ఆటోలో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా తడ్రికల్ వద్ద తుదిశ్వాస విడిచాడు. మృతుడికి భార్య భీమమ్మ, కూతురు ఉన్నారు. మృతదేహానికి పంచనామ నిర్వహించి, పోస్టుమార్టం నిర్వహించారు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాన్ని తన స్వగృహమైన తుర్కల పెల్లికి అంతిమ దహన సంస్కార్యల నిమిత్తం తరలించారు. చివరిసారిగా మాజీ సర్పంచ్ ఎల్లయ్య మృతదేహాన్ని కడసారి చూసేందుకు గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల వారు, స్నేహితులు ,బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మృదేహానికి పూలమాలు వేసి, నివాళులర్పించారు. చివరి సారిగా గ్రామస్తులు ఆ సర్పంచ్ కు కన్నీటి వీడ్కోలు పలికారు. తన వ్యవసాయ పొలంలో చివరిసారిగా అంతిమ దహన సంస్కారాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఎల్లయ్య మృతదేహాన్ని సందర్శించిన పలువురు ప్రజా ప్రతినిధులు కల్వకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మాజీ సర్పంచ్ ఎల్లయ్య మృతదేహాన్ని మాజీ శాసనసభ్యులు గురుక జైపాల్ యాదవ్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎల్ ఎన్ రెడ్డి, కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు , మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ , మార్కెట్ కమిటీ మజీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ , మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ సర్పంచులు ఇస్లావత్ రమేష్, సక్లి సోమ్లా ,వనజ రామ్ రెడ్డి, సుశీల ఈశ్వర్, కేశవులు, మాజీ ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. మృతిచెందిన సర్పంచ్ పెండింగ్ బిల్లులు చెల్లించాలి మృతి చెందిన మాజీ సర్పంచ్ ఎల్లయ్య గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం సుమారు 23 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం చెల్లించాలని కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ఎముక జంగయ్య కోరారు. సీసీ రోడ్ల కోసం 11 లక్షలు గ్రామపంచాయతీ బిల్డింగ్ 8.60 లక్షలు, లైట్ల కోసం 2.65 లక్షలు, మోరి కోసం 1.35 లక్షలు, 1.5 లక్షల రూపాయలు పైపులైన్ లైట్లు కోసం చేయించడం జరిగిందని ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులను మంజూరు చేయాలని ఆయన కోరారు అలాగే విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన మాజీ సర్పంచ్ ఎల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య కోరారు. అలాగే రాష్ట్రంలో సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.

# సోషల్ మీడియాలోనీ పోస్ట్ కు స్పందించిన కార్పొరేటర్





-బన్నాల గీతా ప్రవీణ్

ఉప్పల్ 20 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

చిల్కానగర్ డివిజన్లోని ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ వెనక మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు పాడైపోయిన విషయాన్ని సోషల్ మీడియాలో చూసి వెంటనే స్పందిస్తూ , ఓపెన్ జిమ్ముని సందర్శించి పాడైపోయిన పరికరాలను వాకర్స్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కి చూయించుతూ మున్సిపల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ వచ్చే వాకర్స్ కి సరిపోడం లేదని మరొక కొత్త జిమ్ ఏర్పాటు చేయాలని వారు కార్పొరేటర్ ని కోరడం జరిగింది కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఓపెన్ జిమ్ ప్రాంతం నుండే ఫోన్ ద్వారా జోనల్ కమిషనర్ గారితో మాట్లాడుతూ పాడైపోయిన పరికరాలను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ప్రజలు అధిక సంఖ్యలో ఓపెన్ జిమ్ వాడుతున్న విషయాన్ని వారికి చెబుతూ మరొక కొత్త ఓపెన్ జిమ్మును ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ పాడైపోయిన ఓపెన్ జిమ్ పరికరాలను వెంటనే మరమ్మత్తులు చేయిస్తానని కొత్త జిమ్ము కు కూడా ప్రతిపాదనలు పెట్టి వెంటనే సాంక్షన్ ఇచ్చి కొత్త జిమ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది సోషల్ మీడియాలో ఓపెన్ జిమ్ సమస్యను చూసి వెంటనే స్పందించిన కార్పొరేటర్ మీరేనని అక్కడ ఉన్న వాకర్స్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ గారిని ప్రశంసిస్తూ చప్పట్లతో వారిని అభినందించారు

# కుంట్లూరులో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆధ్వర్యంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు శ్రీనగర్ కాలనీ శ్రీ వినాయక వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ప్రాంగణంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కుంట్లూరు ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహించి కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు లేంకోజు యాదగిరి చారి సభా అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి,విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుంట్లూరు తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వారు విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం కొంత స్థలాన్ని సంపాదించుకోవడం అభినందనీయం అన్నారు. యజ్ఞ మహోత్సవాలు పండుగలు కలిపి జరుపుకోవడం వలన విశ్వబ్రాహ్మణుల మధ్య అనుబంధాలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా అవసరం అన్నారు. ప్రతి ఒక్కరు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏ సమయానికి చేయవలసిన పనులను ఆ సమయానికి పూర్తి చేస్తే జీవితంలో విజయం సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాసచారి,



ప్రధాన కార్యదర్శి ఆందోజు శ్రీనివాస చారి, కోశాధికారి పోలోజు రమేష్ చారి, ప్రచార కార్యదర్శి దార్ల. శ్రీనివాసచారి, తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కుంట్లూరు సంగం అధ్యక్షులు బైరోజు మాణిక్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మునగాల మనోజ్ కుమార్ చారి, ప్రధాన కార్యదర్శి సైదాచారి, ఉపాధ్యక్షులు బిక్షపతి, నాగభూషణ చారి, వెంకటాచారి, కోశాధికారి చంద్రయ్య చారి, ప్రచార కార్యదర్శులు నామోజు శ్రీనివాస చారి, భౌరోజు శ్రీనివాసచారి, కలకోటి నరసింహ చారి, సహాయ కోశాధికారులు ఈశ్వర చారి, లింగా చారి, లక్ష్మణ చారి, గౌరవాధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి, కొండోజు నరసింహ చారి, పెద్ద కొలిమి బ్రహ్మచారి, నామోజు బిక్షపతి చారి, కొత్తోజు వెంకటాచారి, నాగార్జున పాపా చారి, అందోజు దయానంద చారి, నామోజు రత్నాచారి, మారోజు వెంకటేశం చారి, కొండేజు రామాచారి, పడకంటి కృష్ణమాచారి,రాష్ట్ర జిల్లా నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం పలు డివిజన్ల కమిటీ సభ్యులు విశ్వబ్రాహ్మణ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో టిపిసిసి లేబర్ సెల్ నియోజకవర్గం, డివిజన్ అధ్యక్షుల ఎన్నిక

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):

టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో లేబర్ సెల్ శేర్లింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా బాబు గౌడ్ ను, గచ్చిబౌలి డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ గా కరీము, హాఫీజ్పేట్ డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ గా కరీం,మియాపూర్ డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ గా మన్నే జితేందర్ ముదిరాజ్ లకు నియామక పత్రాలను జీహెచ్ఎంసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు వీరమల్ల వీరేందర్ గౌడ్, జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు దినేష్ రాజ్, జీహెచ్ఎంసీ కార్యదర్శి ముద్దంగుల తిరుపతి లు అందజేసారు .తదనంతరం శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి ద్వారా నియామక పత్రాలను తీసుకోవడం జరిగింది.




## అట్టహాసంగా ప్రారంభమైన CBSE -7 క్లస్టర్ గర్ల్స్ బాస్కెట్ బాల్ గేమ్స్.

శామీర్ పేట్, సెప్టెంబర్ 20,(ప్రజాజ్యోతి)



శామీర్ పేట్ ఎక్సలెన్షియా CBSE-7 బాస్కెట్ బాల్ గర్ల్స్ గేమ్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతదేశం తరపున అంతర్జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకారిని పుష్ప సింతల్ కుమార్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నార్మన్ ఇస్సాక్ హాజరైయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజం అని, క్రీడలు జీవితంలో క్రమశిక్షణ, ఒదిగి ఉండడం నేర్పుతాయి అని చెప్పారు .గెలిచామని గర్వపడకూడదు ఓడామని నిరుత్సాహపడకూడదు, ఓటమి గెలుపుకు నాంది అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ వెంకట్ మురికి మాట్లాడుతూ తమ కళాశాలలో టోర్నమెంట్ నిర్వహించడం ఎంత సంతోషగా ఉందని అన్నారు. ఈ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల చెందిన విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి అండర్ -14, అండర్ -17, అండర్ -19 విభాగాలలో క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎక్సలెన్సీ కళాశాలలో భారతదేశంలో ఉన్న వివిధ క్రీడలు పోటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెన్షియా సీఈఓ ఈశ్వరన్ , బాయ్స్ క్యాంపస్ సెంటర్ హెచ్వోడి రమేష్ ,ప్రిన్సిపల్ నీరజ కౌశిక్ , సీబీఎస్ఈ ఫౌండేషన్ అకాడమిక్ హెడ్ ఏక్ నాథ్ పాఠశాల అధ్యాపకలు తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ అంతరాయం



శామీర్ పేట్ , సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి)

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏఈ సురేందర్ శుక్రవారం తెలిపారు. బొమ్మరాసి పేట విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బొమ్మరాసిపేట్ గ్రామానికి, వ్యవసాయ పోలాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే మధ్యాహ్నం దేవరయాంజల్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం1:30 గంటల నుంచి 3: 00 గంటల వరకు దేవరయంజాల్ లోని గోదాములకు, కొన్ని ప్రాంతాల వ్యవసాయ కనెక్షన్ విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని శామీర్ పేట విద్యుత్ ఏఈ కోరారు.

## హిందువులపై దాడి జరిగితే సహించేది లేదు శ్రీరాములు అందెల

**-దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి శ్రీరాములు అందెల**



ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో నిన్న రాత్రి మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఒక వర్గం తీసినటువంటి ర్యాలీలో కొందరు హిందువుల ఇండ్లపై రాళ్లతో దాడి చేశారు, దాడి చేస్తూ స్థానికంగా నివసిస్తున్నటువంటి హిందువులను చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారని అక్కడ హిందువులు ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ గారు ఈరోజు ఉదయం భగత్ సింగ్ నగర్ కి చేరుకొని స్థానిక హిందువులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడి దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అన్నారు, లేని యెడల దీనిపై పెద్ద ఎత్తున ఆందోళనలు ఉంటాయని, శాంతిభద్రతులు లోపిస్తే దీనికి పూర్తి బాధ్యత పోలీస్ శాఖ వారే బాధ్యత వహించాలని అని అన్నారు. అనంతరం సరూర్నగర్ అధ్యక్షులు సిద్దు ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రెస్ మీట్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, చిన్న సురేష్ ముదిరాజ్, కిరణ్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వాటర్ కేంద్రాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):

నందిగామ మండలం బండోనిగూడ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య తన సొంత ఖర్చులతో నిర్మించిన ఉచిత వాటర్ ఫిల్టర్ కేంద్రాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి లేకపోయినా ప్రజలకు ఉచితంగా శుద్ధ జలాన్ని అందిస్తూ దాహార్తి తీర్చడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే కు తిలకం శుద్ధి మంగళహారతి తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లే కుమార్ గౌడ్, మంకల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, రాజు, యాదయ్య, పాండు, ఆంజనేయులు, జెట్టా శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డల సంక్షేమం కోసం పోషణ అభియాన్









**-పోషణ అభియాన్ లో కిశోర బాలికల రక్తహీనత నిర్మూల చర్యలు**

**-గర్భిణీ స్త్రీలకు ముర్రుపాల ఆవశ్యకత మీద అవగాహన కల్పించాలి**

**-జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి , సెప్టెంబర్ 20 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లి, బిడ్డలకు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలకు పోషకాహారం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకునేలా వారిని చైతన్య పరచాలన్నారు. జిల్లాలో ఈ నెల ఒకటి నుండి 30 వరకు నిర్వహిస్తున్న జాతీయ పోషణ మాసంలో సిబ్బంది, ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల పోషణ, పోషకాహారం, పరిశుభ్రతపై వివరించాలన్నారు. జిల్లాలోని 1504 అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, తల్లి, బిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతిరోజు గర్భిణీలకు, బాలింతలు, పిల్లలకు పాలు, గుడ్లు, పోషక విలువలు కలిగిన హారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి, ఆశ, వైద్య సిబ్బంది సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పోషణ, ఆరోగ్య శుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మురుపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించేలాచూడాలన్నారు. ముర్రుపాలు తాపడం వలన పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండడంతో పాటు, రోగనిరోధక శక్తి పెంపొందించుకుంటారని తెలిపారు. పోషణ లోపం కలిగిన పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని ఆరోగ్యవంతులుగా మార్చేలా చర్యలు చేపట్టాలన్నారు., ప్రతి చిన్నారి వయసుకు తగిన బరువు, ఎత్తు ఉండేలా పోషక ఆహారాన్ని అందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రక్తహీనత లోపం లేకుండా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పోషణ విలువలు ఉన్న ఆహారం తీసుకోవడంతో పాటు రాగులు, జొన్నలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు వంటివి తీసుకోవాలని సూచించారు. వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని మహిళా శిశు సంక్షేమ అధికారిణి ని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, అంగన్వాడి, వైద్య శాఖ సిబ్బందిచే కలెక్టర్ పోషణ అభియాన్ కార్యక్రమం అమలుపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం, చిన్నారులకు అక్షరబ్యాస కార్యక్రమం, అన్నప్రాస కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, 7 వ జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు, అంగన్వాడి సిబ్బందికి శు భాకాంక్షలు తెలియజేశారు. తల్లి, బిడ్డల సంపూర్ణ ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళా, శిశు సంక్షేమం,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ తల్లి బిడ్డల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు వివిధ అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ప్రదర్శించిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డా 'గాయత్రీ దేవి , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా పిడి గీత, సిడిపిఓలు, సూపర్వైజర్లు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాడెట్లను దేశ క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరుడిగా మార్చాలి





-ఎన్సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ సునీల్ అబ్రహం

సంగారెడ్డి, సెప్టెంబర్ 20 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

గ్రూప్ కమాండర్ కల్నల్ సునీల్ అబ్రహం, ఎన్‌సిసి గ్రూప్ ప్రధాన కార్యాలయం, నిజామాబాద్ సెప్టెంబర్ 19, 2024 న ఐఐటి హైదరాబాద్‌ను సందర్శించారు.గ్రూప్ కమాండర్ కల్నల్ సునీల్ అబ్రహం, ఎన్‌సిసి గ్రూప్ ప్రధాన కార్యాలయం నిజామాబాద్ సెప్టెంబర్ 19 న ఐఐటి హైదరాబాద్‌ను సందర్శించారు. 33 తెలంగాణ బెటాలియన్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ కల్నల్ రమేష్ సారియల్ ఐఐటి హైదరాబాద్‌లో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ అబ్రహంను స్వాగతించారు. వచ్చిన తరువాత, గ్రూప్ కమాండర్ డైరెక్టర్ ఐఐటి హైదరాబాద్ డాక్టర్ బిఎస్ మూర్తిని కలిశారు . ఎన్‌సిసికి సంబంధించిన సమస్యలను చర్చించారు. అతనికి ఐఐటి హైదరాబాద్ ఎన్‌సిసి క్యాడెట్లు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. మరియు తరువాత ఐఐటి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎన్‌సిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించాడు మరియు క్యాడెట్లను దేశ క్రమశిక్షణ మరియు బాధ్యతాయుతమైన పౌరుడిగా ప్రోత్సహించాడు. వారు వారి ప్రవర్తనలో విధేయుడిగా, ధర్మబద్ధంగా మరియు నిజాయితీగా ఉండాలి. అపూర్వమైన అభిరుచితో సానుకూల సమాజ సేవ చేయమని అతను క్యాడెట్లను ప్రోత్సహించారు.

## ప్రజారోగ్య భద్రత కోసమే పారిశుధ్యం పట్ల చర్యలు







- ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత
- పారిశుధ్య నిర్వహణపై ప్రజల్లో విస్తృత అవగాహన
- స్వచ్ఛత హి సేవలో గ్రామాల్లో వ్యర్థాల తొలగింపు

యాచారం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):

స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల్లో భాగంగా ప్రజారోగ్య భద్రతపై గ్రామాల్లో పారిశుధ్యంపై మరింత దృష్టి సారిస్తున్నామని ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత అన్నారు. మండలంలో శుక్రవారం తాడిపర్తి, తక్కల్లపల్లి, గడ్డమల్లాయగూడ, చౌదర్పల్లి, యాచారంలలో పారిశుధ్య నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు, రోడ్లకు ఇరువైపులనున్న పిచ్చి మొక్కలను పారిశుధ్య సిబ్బంది ద్వారా తొలగింప చేశారు. తడి పొడి చెత్త సేకరణ, ఇళ్లల్లో నీటి సంపులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తడి పొడి చెత్తను వేరువేరుగా అందించాలని చెత్తను డ్రైనేజీ, మోరీ, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాలబారిన పడతారని అన్నారు. పరిశుభ్రతలో ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని అన్నారు. నీటి సంపుల్లో ఎక్కువ రోజులు నీటి నిల్వలు ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఐకెపి, అంగన్వాడి సిబ్బందితో పాటు ఆశ వర్కర్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్ లో బీజేపీ సభ్యత్వ నమోదు

-పాల్గొన్న ఉప్పల్ మాజీ ఎం ఎల్ ఏ ప్రభాకర్

ఉప్పల్ 20 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)



ఈరోజు బిజెపి సభ్యత్వ నమోదులో భాగంగా చర్లపల్లి డివిజన్ లో శక్తి కేంద్రం ఇంచార్జ్ కొమ్ము నర్సింగ్ రావు ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ నంబర్102,106 లలో మరియు చక్రిపురం శక్తి కేంద్రం ఇంచార్జ్ ఎం లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ నంబర్ 94 95 లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేసి పలువురు కాలనీవాసులకు , బస్తీ వాసులకు సభ్యత్వం అందజేశారు ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డి.నాదం,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు,మహిళా మోర్చా నాయకురాలు నాగమణి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు యండి ఎజాజ్, డివిజన్ ఉపాధ్యక్షులు అశోక్ బోళ్ల శీను యువమోర్చా అధ్యక్షులు రాంబాబు మహిళా మోర్చా అధ్యక్షులు చంద్రకళ సీనియర్ నాయకులు సోహన్ సింగ్ రమేష్ చౌదరి విద్యాసాగర్ మరియు వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



(ప్రజా జ్యోతి సెప్టెంబర్20/ తలకొండపల్లి)

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన నిదురం శేఖర్ యాదవ్ మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయము అందజేశారు.ఇట్టి విషయాన్ని చంద్రదన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన 3000 రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారులికుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేగరి రాములు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు నిదురం యాదయ్య,ఉపాధ్యక్షులు నిదురం చెన్నయ్య యాదవ్,బండేల శ్యాంసుందర్ రెడ్డి, రాఘవాచారి,నిదురం యాదయ్య,గణేష్ యాదవ్,నిదరం యాదయ్య,నిదరం చెన్నయ్య,వారి కుటుంబ సభ్యులులి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య పరిస్థితులపై త్రి సభ్య కమిటీ నియమించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-హర్షం వ్యక్తం చేసిన బిఆరఎస్ నాయకులు



నందిగామ, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్యను వైద్య ఆరోగ్య పరిస్థితుల పై త్రి సభ్య కమిటీ అధ్యక్షతన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ ల తో త్రి సభ్య కమిటీని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన నందిగామ మండల నర్సప్పగూడ బిఆర్ఎస్ నాయకులు బంటారం సుదర్శన్ గౌడ్, కృష్ణయ్య, జంగిలి కుమార్, రాజేందర్ తెలిపారు.

## కెపిహెచ్ బి లో నేటితో ముగియనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**-నిమజ్జనానికి బందోబస్తు కల్పించాలని పోలీస్ శాఖ వారిని కోరిన శేరి సతీష్ రెడ్డి...**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి టెంపుల్ బస్ స్టాప్ లో కెపిహెచ్బి కల్చర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యు లు శేరి మమత సతీష్ రెడ్డి, సారధ్యంలో పూజ కొరకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించిన కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస రావు, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య, కూకట్ పల్లి సీఐ ముత్తు, కెపిహెచ్బి సిఐ వెంకటేశ్వరావు, గణనాథుని పూజలు అందుకున్నారు. ఈ 14 రోజులు గణనాథుని దీవెనలు కెపిహెచ్బి ప్రజల ఆశీర్వాదంతో ప్రతిరోజు ఇక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయని , శనివారం జరగబోయే నిమజ్జన కార్యక్రమానికి బందోబస్తు సహాయ సహకారాలు అందించాలని శేరి సతీష్ రెడ్డి వారిని కోరడం జరిగింది. మాఆహ్వానాన్ని గౌరవించి పూజకు విచ్చేసిన అతిథులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండి అరవింద్ రెడ్డి, కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ సంజీవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దళిత రత్న మేకల్ మైకేల్, బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిడికిడి గోపాల్ చౌదరి, లక్ష్మీనారాయణ, బిజెపి లక్ష్మి, సుభాష్, కళ్యాణ్, మణీ, బాబున్న, రామకృష్ణారెడ్డ, మోహిస్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఫండింగ్ రౌండ్‌ను ముగించిన ఫిజిక్స్ వాలా



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**
దేశ వ్యాప్తంగా విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రముఖ విద్యా సంస్థ ఫిజిక్స్ వాలా ప్రైవేట్ లిమిటెడ్(పిడబ్ల్యూ) 210 మిలియన్ డాలర్లను సేకరించి, తన సిరీస్ బి ఫండింగ్ రౌండ్‌ను ముగించిందని ఫిజిక్స్ వాలా వ్యవస్థాపకుడు, సీఈఓ అలఖ్ పాండే శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ పెట్టుబడి కంపెనీ పోస్ట్-మనీ విలువను ఆకట్టుకునే విధంగా 2.8 బిలియన్ యూఎస్ డాలర్లకు తీసుకు వచ్చిందన్నారు. ఇది విద్యార్థులకు ప్రతి దశలో మద్దతునిస్తూ, విద్య, కెరీర్ పురోగతిలో విశ్వసనీయమైన, సమగ్ర భాగస్వామిగా దాని పాత్రను పటిష్టం చేస్తుందన్నారు.

# మార్పులు చేర్పుల సవరణకు చర్యలు చేపడుతున్నాం

**- ఎడీఈఓ, ఎంపీడీవో నరేందర్ రెడ్డి**



**యాచారం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**
ఓటరు జాబితాల్లో అక్కడక్కడ నమోదైన తప్పులను సవరించేందుకు శుక్రవారం అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో సందర్శించి ఓటర్ల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాల్లో అర్హులైన ఓటర్లంతా ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని పలువురు ఓటర్లు ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామాల్లో వార్డుల వారీగా ఇప్పటికే మార్పుల చేర్పులకై వచ్చిన అభ్యంతరాలను పరిశీలిస్తున్నామని ఓటరు జాబితాల్లో అక్కడక్కడ తప్పుగా దొర్లిన ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో సమగ్రంగా పరిశీలించి వారంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ విషయంలో ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్ నోటు పుస్తకాలు పంపిణీ



**కల్వకుర్తి సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి):**
వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ అఫీషియల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముకురాల గ్రామంలో పాఠశాలకు కంప్యూటర్ మరియు నోట్ బుక్ లు కంబాక్సులు పెన్సిల్స్, స్కేలు, బిస్కెట్ ప్యాకెట్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. కంప్యూటర్ దాత ఇరువెంటి రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ ఛైర్మెన్ జూలూరి సత్యనారాయణ, డిస్టిక్ ఆఫీసర్ ఇరువెంటి రమేష్ జోన్ చైర్మన్ కూన సంతోష్, కల్వకుర్తి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చిదిరే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్ కుమార్ ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎస్ఐ కు శుభాకాంక్షలు తెలిపిన చైర్ పర్సన్ మనోరమ



**అలంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 20:**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నూతన SI గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటస్వామికి మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారు అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ దంపతులు, మరియు మద్దిలేటి,హరిబాబు,రాజేష్,సామేలు తదితరులు ఉన్నారు.

# జిల్లాల వారిగా వర్గీకరణ చేయాలి

**- డాక్టర్ పిడమర్తి రవి**

**- వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**
ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలి అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి 10 జిల్లాలలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని కొన్ని జిల్లాలలో మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయమని ఈ కమిటీ మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా మొదటిరోజు వికారాబాద్ పట్టణానికి చేరుకున్న యాత్రను ఉద్దేశించి పిడమర్తి రవి మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర ఉంటుందని అన్నారు.



తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద కులాలకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం తక్కువగా ఉందని మాదిగలు, లంబాడీలు, మాలలకు, ముదిరాజులకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారుఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఈదనోళ్ళ రాజు, నారాయణపేట జెడ్పిటిసి మోషవర్ రవి, మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బుల్లికొండ వీరేందర్, ఎంహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మోదుగు జోగారావు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు జేర్రిపోతుల సాయన్న మాదిగ, మాదిగ జేఏసీ ఓయూ అధ్యక్షుడు జోగు గణేష్, కళాకారులు మాదిగ పిడమర్తి రాంబాబు, గద్దల రమేష్, వజిత్, గణేష్ కథ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ ను అభివృద్ధి చేస్తా శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్







**మోమిన్ పెట్ సెప్టెంబర్ 20. (ప్రజా జ్యోతి ):**

ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే మన ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మోమిన్ పేట్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ ద్వారా రూ. 500.లకు గ్యాస్ సిలిండర్ పొందుతున్న లబ్ధిదారులకు,(ప్రొసీడింగ్) గుర్తింపు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్ గ్యాస్ సిలిండర్ పొందుతున్న లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసిన 6 గ్యారంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. యావత్ తెలంగాణలో ఉన్న ఆడపడుచుల ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. బి ర్ ఎస్, బీజేపీ పాలనలో మహిళలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలు గత ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. సిలిండర్ దర రూ. 400 నుండి 1000, రూపాయల వరకు పెంచిన ఘనత గత ప్రభుత్వానిదే అని అన్నారు. గతంలో కూడ మహిళలకు చేయూతను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళా సంఘాలకు పూర్వ వైభవం వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ఇప్పటికే పావుల వడ్డీ రుణాలు పునః ప్రారంభించారు. సబ్సిడీ ద్వారా 500, రూపాయలకే అందిస్తున్నామన్నారు. త్వరలో మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ 2500, రూపాయలు ఇస్తామన్నారు. అదేవిధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా తులం బంగారం, ప్రైవేటు ఉద్యోగాలు త్వరలో ఇస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తెల్ల రేషన్ కార్డులు పంపిణి చేస్తామన్నారు. అన్ని విధాల రైతులను ఆదుకుంటామన్నారు. రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నర్సోత్తం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్, మండల ప్రత్యేక అధికారి పూర్ణచందర్ రావు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎంపిడిఓ యాదగిరి, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఆర్ఐ గోవర్ధన్, అయా శాఖల అధికారులు, నాయకులు సుభాష్ గౌడ్, మహేందర్ రెడ్డి, నాయకులు సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, జిల్లా డిసిసి కార్యదర్శి మణయ్య యాదవ్, ఎజాజ్ పటేల్, సిజ్జు, అస్లాం, విఠల్, రఘురాంరెడ్డి, మున్వర్ పాషా, బిచ్చిరెడ్డి, చంద్రన్న, మహేందర్ చారి, మల్లారెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, పంచాయతి కార్యదర్శులు, ఆయా గ్రామాల లబ్దిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఇష్టానుసారంగా సమయపాలన పాటించని ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు

**-అతని దుష్ప్రవర్తన తీరు పట్ల విచారణ వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**-అధికారులు సి.ఆర్.టి ఉపాధ్యాయుడు రాజు నాయక్ ను వెంబడి సస్పెండ్ చేయాలి**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 20 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాజ నాయక్ ను విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు పాఠశాల ముందు బయటాయించి ఆందోళన చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఆశ్రమ పాఠశాలలో సి.ఆర్.టి ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్న రాజు నాయక్ సమయపాలన పాటించకుండా,ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని,తన దుష్ప్రవర్తనతో ఉపాధ్యాయ వృత్తికే ఆటంకం కలిగిస్తున్నాడని, పాఠాలు బోధించకుండా తన సొంత వ్యాపారాలపై మక్కువ చూపిస్తున్నాడని,పాఠశాల సమయంలో హాస్టల్ గది లో నిద్రిస్తున్నాడని ఉపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేశారు.రెండు రోజుల క్రితం ఉపాధ్యాయుడు నిద్రిస్తున్న ఫోటోలు,దుష్ప్రవర్తన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కాక ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న



నవాబుపేట ఎస్సై విక్రమ్,చౌడాపూర్ మండల ఆర్ ఐ లింగప్ప,రాము సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు సర్దిచెప్పి,పై అధికారులతో విచారణ జరిగేలా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.సమాచారం అందుకున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి ఆశ్రమ పాఠశాలను సందర్శించి,ఉపాధ్యాయ సిబ్బందిని,విద్యార్థులుతో, గ్రామస్తులతో అభిప్రాయ వివరాలను సేకరించి స్పష్టమైన నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్ కి నివేదిక అందించి చర్యలు తీసుకుంటామని డిటిడిఓ కమలాకర్ రెడ్డి తెలపడం జరిగింది.

---

# ప్రారంభమైన ఓరియంటల్ ట్రైమెక్స్ రైట్స్ ఇష్యూ




**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**

దేశంలో ప్రముఖ నేచురల్ స్టోన్స్ ప్రాసెసర్, ట్రేడర్ అయిన ఓరియంటల్ ట్రైమెక్స్ లిమిటెడ్ వారి రూ.48.51 కోట్ల రైట్స్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రైట్స్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను మార్బుల్ బ్లాక్ కోసం అదనపు యంత్రాల ఏర్పాటుకు, 'జెట్ బ్లాక్' గ్రానైట్ క్వారీ అభివృద్ధి, షోరూమ్ కమ్ గోడౌన్ నిర్మాణానికి, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడం, రుణ చెల్లింపుతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలతో పాటు కంపెనీ విస్తరణకు ఉపయోగించ నున్నట్లు చెప్పరు. ఈనెల 18న ఒక్కో షేరు ధర రూ.16.90 ఉండగా, కంపెనీ రైట్స్ ఇష్యూను రూ.11 చొప్పున అందిస్తోందన్నారు. ఈనెల 27న రైట్స్ ఇష్యూ ముగుస్తుందన్నారు.

# మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పనిచేస్తుంది

**-తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**




**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**

మహిళలు సమాజ సృష్టికర్తలని మంత్రి సీతక్క అన్నారు. మహిళా భద్రత, సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ మేరకు శుక్రవారం టెక్ మహీంద్రా క్యాంపస్ లో సీఐఐ ఇండియన్ వుమెన్ నెట్‌వర్క్ తెలంగాణ 10వ వార్షిక లీడర్‌షిప్ సదస్సును ప్రారంభించి మాట్లాడుతూ సమాజంలో మహిళలను చిన్నచూపు చూసే మెంటాలిటీ ఉందన్నారు. వ్యాపారాలు, వ్యాపారవేత్తలు పట్టణాలకే పరిమితం కాకూడదన్నారు. తక్కువ అనే ఆలోచన నుండి మహిళలు బయట పడాలన్నారు. పని ప్రాంతాల్లో మహిళలకు భద్రత కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పారిశ్రామికవేత్తలు ఎదిగినప్పుడే సమాజంలో అంతరాలు తగ్గుతాయన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు దృష్టి పెట్టారన్నారు. ప్రయాణాలు, పని ప్రాంతాల్లో మహిళా భద్రత కోసం టి సేఫ్ యాప్ తీసుకొచ్చామన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 20:**

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని మల్కపూర్ గ్రామ పంచాయతీ యందు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛందా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం యందు గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,ఎం. మేఘ్యా నాయక్,కే. రాజేందర్ రెడ్డి,సిహెచ్ రామాంజనేయులు,చిన్న కురువ వెంకటయ్య మరియు గ్రామ ప్రజలు,నాయకులు యువకులు,అందరూ హాజరు అయి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ స్వచ్ఛతాయే మానవసేవ అను భావానికి పిలుపునిచ్చారు.

# శుభప్రద్ పటేల్ ను అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**- వికారాబాద్ జిల్లాలో తాజా రాజకీయాలపై సుదీర్ఘ మంతనాలు**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ శుక్రవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. బీసీ కమిషన్ సభ్యుడిగా మూడు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేయడంతో కేటీఆర్ వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. బీఆర్ఎస్ పార్టీలో శుభప్రద్ పటేల్ కు కీలక స్థానం ఉంటుందని భరోసా కల్పించారు. బీఆర్ఎస్‌తోనే యువతకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో గతం కన్న రెట్టింపు ఉత్సహం తో పని చేయాలని సూచించారు. తెలంగాణ లో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన దరఖాస్తులపై దృష్టి సారించాలి






**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

జిల్లాలో ప్రజాపాలన సీవా కేంద్రాలు ప్రతి గ్రామ పంచాయతి లో ఏర్పాటు చేసామని, ప్రజా పాలన పై వచ్చిన దరఖాస్తులపై ద్రుష్టి సారించి క్షుణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల ఏం పీ డి ఓ లు, ఏం పీ ఓ లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 566 గ్రామా పంచాయతీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలకు వచ్చిన ప్రజలు ఏ ఒక్కరిని కుడా రిటన్ పంపరాదని, వారి యొక్క గ్యాస్ సిలిండర్ కనెక్షన్ కోసం రేషన్ కార్డ్, ఆదార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ , ఫోన్ నెంబర్ తీసుకొని ఏదైనా సమస్య ఉంటె క్లియర్ చేయాలని ఎవ్వరిని కూడా తిరిగి పంపరాదని ఆదేశించారు. ప్రజాపాలన యాప్ లో రేషన్ కార్డ్స్ ఎంత మందికి మ్యాచ్ అయినవి, మ్యాచ్ కానివి ఇంకా ఎన్ని ఉన్నవని మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో ఉండే అంగన్ వాడి సెంటర్ల బిల్డింగ్స్ కు పెయింటింగ్ , త్రాగు నీరు, టై లెట్స్ పూర్తి చేయాలనీ, నర్సరీ లలో నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలనీ , పనులన్నింటిని పెండింగ్ ఉండకుండా పూర్తి చేయాలనీ ఆదేశించారు. మిషన్ భగీరత వాటర్ ప్రతి సెంటర్ లో ఉండేలా ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. అదేవిదంగా లైట్స్ ఫాన్స్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఏం పీ డి ఓ లు ,మున్సిపల్ కమిషనర్ ల వల్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఉపాది అవకాశాలు పెరిగే విధంగా జాబ్ కార్డ్స్ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. గ్రామాలలో నిరంతరం పారిశుద్యం మెరుగు పరుస్తూ పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ పై ద్రుష్టి పెట్టాలనీ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సు లో అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ డి ఎ శ్రినివాష్, మిషన్ భగీరత ఇ ఇ చల్మా రెడ్డి , శిశుసంక్షేమ శాఖా అధికారి కృష్ణ వేణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రియాజ్**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రియాజ్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయమును సందర్శించిన సందర్భంగా డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలలో మౌళిక వసతుల కల్పన కృషి చేస్తామని చెప్తూ పాఠకులు, విద్యార్థిని , విద్యార్థులు , ఉద్యోగార్దులకు పోటి పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం అవ్వాలో సలహాలు సూచనలు చేశారు. జాబ్ కాలెండర్ ప్రకారం నోటిపికేషన్లు వస్తాయని చక్కని ప్రణాళికతో స్కూలు పుస్తకములు , ఇంటర్ పుస్తకములు, జనరల్ పుస్తకములు చదవడం ద్వారా లబ్ది పొందుతారని తెలియజేశారు. రాష్ట్రం లోని అన్ని గ్రంథాలయాలలో వికారాబాద్ కేంద్ర గ్రంథాలయము లో అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, ఉద్యోగార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని తెలియజేయాశారు. ఉద్యోగార్థులు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి .సురేష్ బాబు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో అండర్ 14 విద్యార్థులకు క్రీడల పోటీలు

**-ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి అండర్ 14 విద్యార్థులకు (ఎస్ జిఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులందరూ తమకు ఇష్టమైన ఆటపాటల్లో పాల్గొనాలన్నారు. క్రీడలు శారీరక, మానసికంగా దృఢంగా ఉండటానికి దోహదపడుతుందని అన్నారు. ఉన్నత చదువుల తోపాటు క్రీడలలో విజయం సాధించేలా విద్యార్థులందరూ ఇష్టంతో ఆటపాటల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, నాయకులు కేడం లింగమూర్తి, యండి హసన్, ఎంఈఓ దేశి రెడ్డి, హెచ్ఎం వాసుదేవ రెడ్డి, అధ్యాపకులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో దిగజారిన వైద్య ఆరోగ్య పరిస్థితులపైన ముగ్గురితో బిఆర్ఎస్ కమిటీ

**- కమిటీలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు చోటు**

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):

రాష్ట్రంలో దిగజారిన వైద్య ఆరోగ్య పరిస్థితులపైన అధ్యయనానికి ముగ్గురితో బిఆర్ఎస్ కమిటీని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించారు. హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రులను సందర్శించి కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ రాజయ్య అధ్యక్షతన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లతో త్రీ సభ్య కమిటీ ఏర్పాటు చేశారు. గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన వైద్య ఆరోగ్య పరిస్థితుల పతనంపైన భారత రాష్ట్ర సమితి ఒక నిజనిర్ధారణ, అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఏర్పాటు చేసిన ఈ కమిటీ మాజీ ఉప ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ రాజయ్య తో పాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఏంఎల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కమిటీలో ఉంటారు. డాక్టర్ రాజయ్య ఆధ్వర్యంలో ఈ కమిటీ గాంధీ ఆసుపత్రి తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రిలను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి నిర్మాణాత్మకమైన సూచనలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న వైద్య ఆరోగ్య పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, ఈ



నేపథ్యంలో పార్టీ తరపున అధ్యయనం చేసి ఒక నివేదిక ఇచ్చే అవకాశం కల్పించిన పార్టీకి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు. రానున్న వారం రోజులపాటు విస్తృతంగా పర్యటించి, క్షేత్రస్థాయిలో స్థితిగతులను పూర్తిగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా నివేదికను అందజేస్తామని ఆయన తెలిపారు. తాము ఇచ్చే సలహాలు సూచనలతో రాష్ట్రంలోని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# ఎరువుల దుకాణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లా



చేర్యాల (ప్రజాజ్యోతి):

చేర్యాల పట్టణంలోని శ్రీ సాయిశివ ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ఫర్టిలైజర్స్ దుకాణంలోని ఎరువులు, విత్తన విక్రయ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డిని శ్రీ సాయిశివ ఫర్టిలైజర్స్ యజమాని, బీఆర్ఎస్ నేత చేతిరెడ్డి సందీప్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించారు. ఈ మేరకు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా షాపుల యాజమాన్యాలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు అధైర్యపడొద్దని, అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే పల్లా తెలిపారు. అయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంటి, ఏరోళ్ల రామచంద్రం, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ మల్లారెడ్డి, పుల్ల రవి,బుట్టి శ్రీను, ఎలుగల సంపత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గెలుపు ఓటమిలు సహజం

జగదేవపూర్, సెప్టెంబర్20(ప్రజాజ్యోతి)

క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అన్నారు. ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడలను తిగుల్ పాఠశాలలో గురువారం ప్రారంభించారు. శుక్రవారం క్రీడలు ముగిశాయి. బహుమతుల కార్యక్రమానికి పిఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నచ్చిన రంగాల్లో దూసుకుపోవాలని, ప్రతి రంగంలో పోటీ పడాలన్నారు. క్రీడలతో విద్యార్థుల మధ్య పరిచయాలు పెరుగుతాయని తెలిపారు. మండల స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన జట్లకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనసూయ, టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు సత్తయ్య, జిల్లా నాయకులు



శంకర్, యుటిఎఫ్ జిల్లా నేత రాంచంద్రం, పీఈటీలు రాజిరెడ్డి, ఎలియాస్, కవిత, అనంతరాములు, నిషారాణి, వనజ, నరేష్, కొండల్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాములపట్ల గ్రామంలో చోరీ



చిన్నకోడూర్, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):

దొంగలు పడి 520 రూపాయలు నగదు,2 తులం బంగారం, 16 తులాల వెండి అపహరించిన సంఘటన మండల పరిధి రాములపట్ల గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల. ప్రకారం గ్రామానికి చెందిన దమ్మ యాదవ రెడ్డి. 8 నెలల నుంచి సిద్దిపేటలో ఉండగా. శుక్రవారం ఉదయం వచ్చి చూసేసరికి కబోర్డ్ పగలగొట్టి అందులో ఉన్న. 520 రూపాయలు నగదు 2తులము బంగారం 16తులాల వెండినీ దొంగలు అపహరించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు దమ్మ యాదవ రెడ్డి తెలిపారు.

# వైద్యం వికటించి మహిళ పరిస్థితి విషమం

**-అడ్డగోలు ఇంజక్షన్లతో వచ్చి రాని వైద్యం**
**-దుద్దెడలో ఆర్ ఎం పి వైద్యుని నిర్వాకం**
**-విషమ పరిస్థితుల్లో మహిళ**

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ఓ ఆర్ఎంపీ వైద్యుడు తనకు వచ్చిరాని వైద్యం చేయడంతో ఓ మహిళ ప్రాణాపాయ పరిస్థితుల్లో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది. బాధితురాలి భర్త తేలు నర్సింలు తెలిపిన వివరాల ప్రకారం... కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తేలు మహేశ్వరి కాళ్ల నొప్పులు వస్తున్నాయని భర్త నరసింహులు తో కలిసి గురువారం మధ్యాహ్నం మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ఆర్ఎంపీ ఆంజనేయులు వద్దకు వెళ్ళింది. మహేశ్వరిని పరీక్షించిన ఆర్.ఎం.పి ఆంజనేయులు ఆమెకు సెలైన్ ఎక్కించాడని, ఇంతలో మహేశ్వరి వాంతులు చేసుకోవడంతో వెంటనే ఆర్ఎంపీ డాక్టర్ ఆమెకు ఇంజక్షన్ చేశాడని ఆమె భర్త తెలిపారు. ఇంజక్షన్ చేసిన కొద్దిసేపటికే మహేశ్వరి కళ్ళు తేలేసి స్పృహ కోల్పోయిందనీ ఇది గమనించి ఆర్.ఎం.పి ఆంజనేయులు సదరు మహిళను అక్కడే వదిలేసి తనకు అర్జెంటు పని ఉందంటూ సిద్దిపేటకు వెళ్ళిపోయాడనీ పేర్కొన్నారు. మహేశ్వరి పరిస్థితి విషమించడంతో భర్త నర్సింలు ఆమెను ఆటోలో సిద్దిపేటలోని ఒక ప్రైవేటు దవాఖానకు తీసుకువెళ్లగా అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్ కు తీసుకువెళ్లాల్సిందిగా సూచించారు. చేసేది ఏమీ లేక భర్త నర్సింలు తన భార్యను అంబులెన్స్ లో హైదరాబాదులోని యశోదా దవాఖానకు తీసుకువెళ్లాడు. కాగా ప్రస్తుతం మహేశ్వరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. తన భార్యకు ఇంజక్షన్లు ఇచ్చి ఈ పరిస్థితికి కారణమైన ఆర్ ఎం పీ వైద్యుడు ఆంజనేయులు పై చర్యలు తీసుకోవాలని బాధితుల మహిళ తరపు బంధువులు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# రికార్డు స్థాయిలో గణేష్ లడ్డూ వేలం

నంగునూర్ (ప్రజాజ్యోతి):

అప్పలాయ చెరువు గ్రామంలో శ్రీ సిద్ధివినాయక యూత్ అసోసియేషన్ నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో నంగునూర్ మండలంలోనే రికార్డ్



స్థాయిలోగణేష్ లడ్డు వేలం పాట ధర 52000/- రూపాయలు పాట పాడి గణబోయిన సంజన గణేష్ దంపతులు సొంతం చేసుకున్నారు

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

-ఏపీఎం యాదగిరి



రాయపోల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి.

దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం యాదగిరి హాజరయ్యారు. మహిళలలో పాటు కలిసి గ్రామంలో పేరుకుపోయిన చెత్తను, పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన, స్వచ్ఛమైన గ్రామాలే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. వారితో పాటు పంచాయతీ కార్యదర్శి రవీందర్, సీసీ వైకుంఠం, సీఏ కవిత ఉన్నారు.

## దౌల్తాబాద్ నూతన తహసిల్దార్ ను సన్మానించిన రేషన్ డీలర్లు



రాయపోల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి

బదిలీపై దౌల్తాబాద్ మండలానికి నూతనంగా తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర రావును దౌల్తాబాద్ మండల రేషన్ డీలర్లు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర రావును సన్మానిస్తున్న రేషన్ డీలర్లు. దౌల్తాబాద్ మండలానికి బదిలీపై వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ అధ్యక్షులు లక్ష్మణ్, రేషన్ డీలర్లు మల్లేశం, అల్లిశేఖర్ రెడ్డి, సాయిలు, మొగులయ్య, భూషణం, లక్ష్మణ్, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకోట్టి మహిళ మృతి

కొల్చారం (ప్రజాజ్యోతి )

రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం నాడు జాతీయ రహదారి 765 డి పై చోటు చేసుకుంది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోతంశెట్టిపల్లి పరిధిలో గల వడ్డెర కాలనీకి చెందిన ముద్దంగుల దుర్గమ్మ మెదక్ ఆసుపత్రికి వెళ్లి బస్సులో తిరిగి ఇంటికి వస్తుండగా పోతంశెట్టిపల్లి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద బస్సు దిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో మెదక్ నుండి హైదరాబాద్ వెళు తున్న కారు వేగంగా వచ్చి మహిళను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త ముద్దంగుల మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మమ్మద్ గౌస్ అన్నారు.

## సరస్వతీ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

అందోలు, సెప్టెంబరు20 (ప్రజాజ్యోతి):



గణపతి నవరాత్రోత్సవాలు నిర్విఘ్నంగా ముగిసిన సందర్భంగా సరస్వతీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అందోలు మండలం రాంసాన్ పల్లి గ్రామంలో గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా సరస్వతీ యూత్ ఆధ్వర్యంలో గణపయ్యను ప్రతిష్టించి 9రోజుల పాటు ఘనంగా పూజలు జరిపించారు. ఈ సందర్భంగా గణపతి మంటపం వద్ద శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ప్రతీ సంవత్సరం గణపతి నవరాత్రోత్సవాలు ఘణంగా నిర్వహిస్తాం ఆ గణపయ్య ఆశీస్సులు



ప్రజలందరిపై మెండుగా ఉండాలనే సంకల్పంతో మంటపం వద్ద అన్న ప్రసాధ వితరణ చేపట్టి గ్రామస్తులందరికీ అన్న ప్రసాధం అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామంలో ఆనవాయితీగా నిర్వహిస్తున్నాం. ఆదివారం నిమర్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ దారుణ హత్య నేరస్తులను పట్టుకున్న చేగుంట పోలీసులు

చేగుంట (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 20

తేదీ 14-09-2024 నాడు ఫిర్యాదురాలు అయిన జరుపుల దేవి భర్త: శీను గ్రామం ఉసిరిక పల్లి,శివంపేట,మండల్,మెదక్ జిల్లా గారి ఫిర్యాదు మేరకు ఫిర్యాదురాలి తల్లి అయిన మాలోతు లలిత భర్త రామ్ సింగ్,వయస్సు:48 సంవత్సరాలు, కులం:ఎస్టి లంబాడి ,వృత్తి: వ్యవసాయము గ్రామం సాజులాండ చెట్ల తిమ్మాయిపల్లి గారు అదృశ్యమైనట్లు దరఖాస్తు ఇవ్వగా నేరం నెంబర్ 298/2024, మిస్సింగ్ కేసు నమోదు చేశారు.మృతురాలు తేదీ 11-09-2024 నాడు ఉదయం 11 గంటలకు మాసాయిపేటకు బ్యాంకు నుండి, డబ్బులు తీసుకోవడానికి,వెళ్తున్నానని ఇంటి నుండి బయలుదేరినది,కానీ తేదీ 14-09-2024 వరకు ఇంటికి రానందున ఫిర్యాదు చేసినారు. నేరస్తులైన, వల్లపు కనకయ్య వడ్డే కనకయ్య ,వల్లెపు ప్రమీల వడ్డే ప్రమీల నివాసం : గ్రామం ఘనపూర్, మండల్.తూప్రాన్ ,మృతురాలికి తూప్రాన్ లోని కల్లు దుకాణంలో పరిచయమై మృతురాలు శరీరంపై గల బంగారు వెండి వస్తువులను కాచేయాలని ఉద్దేశంతో మృతురాలితో పరిచయం చేసుకుని రెండు మూడు సార్లు కల్లు దుకాణంలో మృతురాలతో కలిసి కల్లు తాగి అమె యొక్క ఫోన్ నెంబర్ తీసుకుని ఒక పథకం ప్రకారం, తేదీ 11-09-2024 నాడు ఉదయం నేరస్తులు మృతురాలికి ఫోన్ చేసి యాదగిరిగుట్ట తీసుకెళ్తామని చెప్పే నగలు వేసుకొని గుడికి రావాలని మృతురాలికి తెలుపగా, మృతురాలు తూప్రాన్ కి రాగా నేరస్తులు వారి యొక్క ఫ్యాషన్ ప్రో బైక్ నెంబర్ %5,35,డీ%,6428,మృతురాలని ఎక్కించుకొని తూప్రాన్ నుండి యాదగిరిగుట్ట,వెళ్ళు మార్గమధ్యలో





జగదేవ్పూర్ దాటిన తర్వాత పీర్లపల్లి అడవి ప్రాంతానికి మృతురాలుని తీసుకెళ్లి గొంతు నులిమి చంపివేసి ఆమె శరీరంపై గల వెండి కడియాలు, వెండి మట్టెలు చెవికి ఉన్న బంగారం,కమ్మలు మరియు మృతురాలి సెల్ఫోన్ లను దొంగలించుకొని మరల తిరిగి వారి యొక్క బైక్ పై ఇంటికి వచ్చినారు తదుపరి,అట్టి వెండి కడియాలు వెండి మెట్టెలు బంగారు,చెవి కమ్మలు తూప్రాన్ లోని పాన్ బ్రోకర్స్ వద్ద కుదువ ఎటట్టి, ఒక స్పెండర్ బైక్ కొనుక్కున్నారు. పైన తెల్పిన బంగారు మరియు వెండి ఆభరణాలు స్వాదీనం చేసుకోవడం జరిగింది అట్టి బంగారు మరియు వెండి యొక్క విలువ సుమారు రూ.33,000/ రూపాయలు . ఈ కేసు ను చేదించడంలో చాక చక్యంగా వ్యవహరించిన, సి .ఐ వెంకట రాజా గౌడ్, యస్.ఐ చైతన్య కుమార్ రెడ్డి, యచ్.సి సత్తయ్య పి.సి లు భాస్కర్, గట్టిప్, రమేశ, మహిశ్ మరియు హెూం గార్డు అర్జర్ లను తూప్రాన్ డి.యస్.పి, యస్. వెంకట్ రెడ్డి, వారిని, అభినందించారు,

## చేపల వేటకు వెళ్లి..నీట మునిగి

పాపన్నపేట,సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):



చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో శు క్రవారం చోటు చేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన నాయికోటి కేశయ్య (58) మత్స్యకారుడిగా జీవనం సాగిస్తున్నాడు.శుక్రవారం చేపలు పట్టడానికి పొడి కుంట చెరువు వద్దకు వెళ్లాడు.చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు.స్థానికులు గమనించి గ్రామస్థులకు,పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.స్థానికుల సాయంతో చెరువులో గాలింపు చేపట్టగా మృతదేహం లభ్యమైంది.మృతదేహన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి కుమారుడు భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వైభవంగా వినాయక నిమజ్జనం ఉత్సవాలు

అల్లాదుర్గంసెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):





వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలందుకున్న వినాయక నిమజ్జన కార్యక్రమం శుక్రవారం మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఎల్లమ్మ కాలనీ గణనాథుడు,మరియు మహారాజ్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విగ్రహాలను ఈ సందర్భంగా మండపాల వద్ద గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భజన కార్యక్రమాలు, శోభ యాత్ర తో ఊరేగింపుగా చిల్వర్ గ్రామం అల్లాదుర్గం ఐబి చౌరస్తా మీదిగా ఊరేగింపుతో చిన్న పెద్ద తేడా లేకుండా ఆట పాటలతో శోభయాత్ర ఘనంగా నిర్వహించారు .

# "విశ్వ కర్మ" తో సంప్రదాయ హస్త కళాకారులకు గట్టి చేయూత శ్రీ ఈటెల రాజేందర్





సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ప్రారంభించి ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర లోని వార్ధాలో జాతీయ 'పీఎం విశ్వకర్మ' కార్యక్రమాన్ని నిర్వహించగా, తదనుగుణంగానే ఈరోజు హైదరాబాద్ విద్యానగర్ లోని జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ (ఎన్ ఎస్ టీ ఐ) లో ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం సంప్రదాయ చేతివృత్తి కళాకారులకు సాధికారత కల్పించడంలో కీలక ముందడుగుగా అభివర్ణించారు. ఈ పథకం ఎంతోమంది విశ్వకర్మల జీవితాల్లో పెనుమార్పులు తీసుకు రావడమేగాక, దేశ ఘన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో ముఖ్య భూమిక పోషిస్తోందని అన్నారు. తెలంగాణలో ఈ పథకం సత్ఫలితాలు ఇస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పేర్లు నమోదవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కుట్టుపనివారు అత్యధిక సంఖ్యలో ఈ పథకం కింద తమ పేర్లు నమోదు చేసుకున్నారని అన్నారు. సంప్రదాయ చేతివృత్తుల వారు, కళాకారులకు ఆధునిక పనిముట్లు, ఆర్థిక సాయం అందించడం ద్వారా వారిని ఈ పథకం సాధికారులను చేస్తోందని అన్నారు.కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు శ్రీ రాజేందర్ సర్టిఫికెట్లను అందజేశారు. డైనమిక్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ, విద్యానగర్ ఐఎంసి ఛైర్మన్ శ్రీ జీ ఆర్ సూర్య రాజ్‌బీ నేషనల్ ఇన్స్ట్రక్షనల్ మీడియా ఇన్స్టిట్యూట్, చెన్నై డైరెక్టర్ ,ఆర్డీఎస్డీఈ తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ కె. శ్రీనివాస రావుతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల హస్తకళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేపథ్యం:

చేతులు, పనిముట్లతో పనిచేసే 18 రంగాలకు చెందిన కళాకారులు, చేతివృత్తుల వారికి సంపూర్ణ సహకారం అందించే లక్ష్యంతో గత ఏడాది సెప్టెంబర్ 17 న ప్రధానమంత్రి "పీఎం విశ్వకర్మ" పథకాన్ని ప్రారంభించారు.ఈ కింది 18 రంగాల వారు ఈ పథకం పరిధిలోకి వస్తారు...

1. వడ్రంగులు 2. నావలను తయారుచేసే వారు 3. ఆయుధాల తయారీదార్లు 4. కమ్మరి పనివారు 5. సుత్తి/ఇతర పనిముట్లు తయారు చేసేవారు 6. తాళంకప్పల తయారీదార్లు 7. కంసాలి పనివారు 8. కుమ్మరి పనివారు 9. శిల్పులు/రాళ్ళు కొట్టే వారు 10. చెప్పులు తయారుచేసే వారు 11. మేస్త్రీలు 12. బుట్టలు/చాపలు/చీపుర్ల అల్లికదార్లు, కొబ్బరి పీచు తో వివిధ గృహోపయోగ వస్తువులు చేసేవారు 13. సంప్రదాయ బొమ్మలు తయారుచేసేవారు 14. నాయీలు 15. పూలమాలల తయారీదార్లు 16. రజకులు 17. టైలర్లు 18. చేపల వలల తయారీదార్లు

ఈ పథకం ద్వారా గుర్తించిన చేతివృత్తుల వారికి పీఎం విశ్వకర్మ సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు అందిస్తారు. నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి 5-7 రోజుల ప్రాథమిక శిక్షణతో పాటు 15 రోజులు లేదా అంతకు మించి అడ్వాన్స్ శిక్షణను అందిస్తారు, ఆయా శిక్షణా కాలాల్లో రోజుకి 500 రూపాయల భృతి, వెయ్యి రూపాయల రవాణా ఖర్చులు ఇస్తారు. పనిముట్ల కొనుగోలు కోసం ఇ - వోచర్ల ద్వారా రూ.15,000 వరకూ సొమ్మును అందిస్తారు. లబ్ధిదారులు తమ



వ్యాపార కార్యకలాపాల అభివృద్ధికి రూ. 3 లక్షల వరకూ పూచీకత్తు లేని రుణం పొందవచ్చు. తొలివిడత కింద 18 నెలల కాలవ్యవధితో రూ. లక్ష, మలివిడతలో 30 నెలల కాల వ్యవధితో రూ. 2 లక్షలు అందిస్తారు. - 18 నెలల మొదటి విడత లో లక్ష రూపాయలు, 30 నెలల కాలం మలి విడతలో 2 లక్షల రూపాయలను ఇస్తారు. లబ్ధిదారులు ఈ రుణంపై 5% వడ్డీ చెల్లిస్తే సరిపోతుంది. ప్రభుత్వం 8% భరిస్తుంది. సాధారణ సర్వీస్ కేంద్రాల్లో ఆధార్ ద్వారా బయో మెట్రిక్ ధ్రువీకరణ అనంతరం పీఎం విశ్వకర్మ పోర్టల్ లో పేర్లను నమోదు చేసుకోవాలి. స్క్రీనింగ్ కమిటీ ఆమోదం అనంతరం నమోదు ప్రక్రియ పూర్తవుతుంది. ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా బయోమెట్రిక్ ధ్రువీకరణ పూర్తయిన 20 లక్షల మంది తమ పేర్లను ఈ పథకం కింద నమోదు చేసుకొన్నారు. దాదాపు 8 లక్షల మంది శిక్షణా కేంద్రాల్లో తమ నైపుణ్యాలకి మెరుగులు దిద్దుకున్నారు. 8 లక్షల మంది రూ.15,000 విలువైన పనిముట్ల వోచర్లను పొందగా, ఆయా పనిముట్లు వారి ఇంటివద్దనే వారికి అందజేసే ఏర్పాట్లు జరిగాయి. అలాగే రూ.1400 కోట్ల విలువైన రుణాలను 1.60 లక్షల మందికి పైగా లబ్ధిదార్లు అందుకున్నారు. వీరంతా తమ వ్యాపారాలను అభివృద్ధి పరుచుకుని మెరుగైన ఆదాయాన్ని పొందుతున్నారు.

తెలంగాణలో పీ ఎం విశ్వకర్మ పథకం అమలు తీరు :

1. నమోదు ధ్రువీకరణలు నమోదు చేసుకున్నవారి సంఖ్య : 2,89,431పూర్తయిన మూడు-దశల ధ్రువీకరణలు: 55,824

2. శిక్షణ వివరాలు

- ప్రారంభమైన కేంద్రాలు : 85 శిక్షణ జరుగుతున్న జిల్లాలు : 26 శిక్షణ అందిస్తున్న విభాగాలు : 14 ( టైలర్లు, మేస్త్రీలు, వడ్రంగి పని వగైరా..)

3. నమోదు/ శిక్షణ పూర్తి

- మొత్తం నమోదైన సంఖ్య (శిక్షణ పూర్తయిన వారు): 29,70161 (929 బృందాలు /బాచ్ లు )

- కొనసాగుతున్న శిక్షణ వివరాలు : 1183 (48 బృందాలు /బాచ్ లు)

4. అందిస్తున్న సహకారం వివరాలు

- భృతి అందజేత : 20,037

- పనిముట్ల కిట్ కోసం ఎంపి కైనవారు : 30,496

- రుణాల ప్రక్రియ పూర్తయిన వారి సంఖ్య : 2,951

5. నమోదు ఆధారంగా ముందున్న జిల్లాలు

1. నల్గొండ 2. కరీంనగర్ 3. కామారెడ్డి 4. నిజామాబాద్ 5. నిర్మల్

# ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-తహసీల్దార్ గఫార్ మియా



కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి 2:30 వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గఫార్ మియా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు తమ యొక్క భూ సమస్యల పరిష్కారానికై సంబంధిత పత్రాలతో తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో అందజేస్తే తమ భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.ఇక నుండి జిల్లా కలెక్టరేట్ కు వెళ్లాల్సిన అవసరం లేదని తహసీల్దార్ తెలిపారు.

# రూ.500లకే గ్యాస్ సిలిండర్

-లబ్ధిదారులకు హామీ పత్రాలు అందజేసిన కౌన్సిలర్ చిట్టిబాబు



అందోలు, సెప్టెంబరు20 (ప్రజాజ్యోతి):

మహాలక్ష్మీ పథకం కింద 6గ్యారంటీల అమలులో భాగంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్ హామీ పత్రాలను లబ్ధిదారులకు కౌన్సిలర్ చిట్టిబాబు అందజేసారు. తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న రూ.500లకే గ్యాస్ సిలిండర్ హామీ పత్రాల అందచేత కార్యక్రమాన్ని శుక్రవారం అందోలు - జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించడం, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిపై ఆర్థిక భారం తగ్గించడం, కాలుష్య రహిత వంట మాధ్యమాన్ని మహిళలకు అందించడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు. అందులో భాగంగానే మంత్రి దామోదర ఆదేశాలమేరకు మహాలక్ష్మి పథకం కింద ఎంపిక అయిన లబ్ధిదారులకు మున్సిపాలిటీ పరిధిలో హామీ పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అన్నీ హామీలు నెరవేరుస్తుందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయం అని, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తున్నదని కౌన్సిలర్ చిట్టిబాబు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన శివంపేట బిఆర్ఎస్ నాయకులు

**-ఇంచార్జ్ రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నవీన్ గుప్త,ఆధ్వర్యంలో**



శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్20

మండల కేంద్రమైన శివంపేటకు చెందిన బిఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్తలు పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులను నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్,మండల సీనియర్ నాయకులు పి.నవీన్ గుప్తా ఆధ్వర్యంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, ఈ సందర్భంగా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు, పార్టీలో చేరిన వారు పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్ అబ్దుల్ కరీం,ఆంజనేయులు,శేఖర్,హనుమంతు,నరేష్,నిఖిల్,యాదగిరి,వెంకటేష్,కరీం,నితిన్,ముద్ద గళ్ళ రాజు,తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ రవీందర్ రెడ్డి,వారాల గణేష్,ప్రభు లింగం గౌడ్,షేక్ అలీ,రాజు,శీను,శోభన్ గౌడ్,మల్లేష్ యాదవ,నాగభూషణం,పెద్ద కోళ్ల విక్రం,తదితర నాయకులు ఉన్నారు.

## ఘనంగా లంబోదరుని శోభాయాత్ర

**-50,000 పలికిన హనుమాన్ నగర్ లడ్డు**



శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్20



శివంపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ లో ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు అందుకున్న విగ్నేశ్వరుడు,శుక్రవారం సాయంత్రం యువకుల నృత్యాలతో బ్యాండ్ బాజాతో అత్యంత భక్తిశ్రద్ధలతో గణేష్ ని శుభయాత్ర కొనసాగింది,వాడవాడనా మహిళలు యువతులు మంగళ హారతులతో ఆదిదేవునికి స్వాగతం పలికారు,బాల బాలికల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, ఆసక్తిగా జరిగిన లడ్డు వేలం పాట లో పెద్దగోని నటరాజ్ గౌడ్ 50 వేలకు రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు,లడ్డు ధర 50 వేలు పలకడంతో యువకులంతా ఆనందంతో చప్పట్లు కొట్టారు.

# త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త





**-జూలై టు డిసెంబర్ 2022,జనవరి టు జూన్ 2023 డీఎల మంజూరు**

**-రెండు డిఏలను ఉద్యోగులకు చెల్లిస్తే ప్రభుత్వంపై రూ.300 కోట్ల భారం**

**-ప్రతినెలా రూ.4,800 కోట్ల జీతాలు చెల్లింపులు.**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

త్వరలోనే ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఆర్థికశాఖ ప్రణాళికలు రూపొందిస్తున్నట్టుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే త్వరలోనే రెండు పెండింగ్ డిఏలను ప్రకటించి ఉద్యోగులకు దసరా కానుకను అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా తెలిసింది. ఆ దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టుగా సమాచారం. ఈ నెలఖారులోగా రెండు డిఏలకు సంబంధించి నిధులు సమీకరించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖను ఆదేశించినట్లుగా ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ ఈ నెలాఖరులోగా నిధులు సమకూరితే అక్టోబర్ జీతంతో కలిపి, ఒకవేళ నిధులు సమీకరణ కాకపోతే నవంబర్ జీతంలో ఈ రెండు పెండింగ్ డిఏలను కలిపి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా సమాచారం. పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని ఉద్యోగ సంఘాలు కొన్ని రోజులుగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో ఈ మేరకు ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రతినెలా రూ.4,800 కోట్ల జీతాలు చెల్లింపులు. ప్రస్తుతం ఉద్యోగులకు సంబంధించి నాలుగుడిఏలు(జూలై- టు డిసెంబర్ 2022, జనవరి- టు జూన్ 2023) పెండింగ్‌లో ఉన్నాయి.ఈ నేపథ్యం లోనే అందులో రెండింటిని ఉద్యోగులకుఇప్పించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. దీనికి సంబంధించి ప్రభుత్వంపై ఎంత ఆర్థిక భారం పడుతుందన్న విషయాన్ని ఇప్పటికే ఆర్థికశాఖ ప్రభుత్వానికి నివేదిక అందించినట్టు గా సమాచారం. గత ప్రభుత్వంలో 2022 జూలై నుంచి ఉద్యోగుల డిఏ (కరువు భత్యం)లు2022 జూలై నుంచి ఉద్యోగుల డిఏ (కరువు భత్యం)లు పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తంగా నాలుగు డిఏలను ఉద్యోగులకు ప్రస్తుతం ఇవ్వాల్సి ఉండగా త్వరలోనే మరో డిఏ డబ్బులు కూడా ఉద్యోగులకు చెల్లించాల్సి రావడం, మొత్తంగా డిఏల సంఖ్య ఐదుకు చేరుకుంటుందని ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రెండు డీఏల్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా తెలిసింది. ప్రస్తుతం ఈ రెండు డిఏలను ఉద్యోగులకు చెల్లిస్తే ప్రభుత్వంపై రూ.300 కోట్ల భారం పడుతుందని ఆర్థిక శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఉద్యోగుల జీతాలు, రిటైర్డ్ ఎంప్లాయీస్ పెన్షన్ల కోసం దాదాపు రూ.4,800 కోట్లను ప్రతి నెలా ప్రభుత్వం ఖర్చు చేస్తుండగా రెండు డిఏల చెల్లింపుతో మరో రూ.300 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడనుంది. జూలై టు డిసెంబర్ 2022,జనవరి టు జూన్ 2023 డీఎల మంజూరు ఈ నేపథ్యంలో అక్టోబర్ 01వ తేదీ లేదా నవంబర్ 01వ తేదీన ఉద్యోగులకు అందించే జీతంలో ఈ రెండు డిఏలను కలిపి ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. సీఎం,డిప్యూటీ సీఎంలను వేర్వేరు సందర్భాల్లో కలిసిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాతపూర్వకంగా తెలియజేయడమే కాకుండా నాలుగు పెండింగ్ డిఏల గురించి కూడా ప్రస్తావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యోగులు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రెండు డిఏలను (జూలై- టు డిసెంబర్ 2022, జనవరి- టు జూన్ 2023)లకు సంబంధించిన డిఏలను ప్రభుత్వం ప్రస్తుతం విడుదల చేయాలని నిర్ణయించినట్టుగా తెలిసింది. జూలై- టు డిసెంబర్ 2022, జనవరి- టు జూన్ 2023 డిఏలను 3.64 శాతంగా గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ, వాటిని అమలు చేయకుండా గత, ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడంతో ప్రస్తుతం వాటిని విడుదల చేసే అవకాశం ఉందని తెలిసింది. (జూలై- టు డిసెంబర్ 2022, జనవరి- టు జూన్ 2023) ఈ రెండు డిఏలను క్లియర్ చేస్తే ఇంకా జూలై- టు డిసెంబర్ 2023, జనవరి- టుజూన్ 2024 పెండింగ్ లో ఉంటాయి. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి డీఏ చెల్లించాల్సి ఉండగా, బీఆర్ఎస్ హయాంలో మూడు డిఏలు, కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఒకడిఏ పెండింగ్‌లో ఉంది.

# సచివాలయంలో కొనసాగుతున్న తెలంగాణ కేబినెట్ సమావేశం

**-ఎజెండా భారీగా ఉండటంతో**

**-సుదీర్ఘంగా కొనసాగనున్న భేటీ**

**-మూడు యూనివర్సిటీల పేర్ల మార్పునకు కేబినెట్ ఆమోదం!**

**-ఆర్వోఆర్,ఆర్ఆర్ఆర్,ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ అంశాలపై కూడా చర్చ**



ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

తెలంగాణ సచివాలయంలో తాజాగా కేబినెట్ భేటీ అయింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కోఠి మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ, తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టారు.ఈ మూడు యూనివర్సిటీల యొక్క పేర్ల మార్పునకు తెలంగాణ కేబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది.మరో వైపు రేషన్ కార్డుల విధి, విధానాలపై కూడాకేబినెట్ భేటీలో చర్చిస్తున్నారు అలాగే ఆర్వోఆర్ చట్టం,ఆర్ఆర్ఆర్, ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ అంశాలపై కూడా చర్చలు జరుగుతున్నాయి. హైడ్రాకు చట్టబద్ధత కల్పించే అవకాశం కనిపిస్తోంది.వరదసహాయక చర్యలు రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, బీసీ కుల గణన, కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు వంటి అంశాలపై చర్చిస్తున్నారు. ఎజెండా భారీగా ఉన్న నేపథ్యంలో భేటీ సుదీర్ఘంగా కొనసాగనుంది. మరో గంట పాటు కేబినెట్ భేటీ ఉండే అవకాశం కనిపిస్తోంది.

# అంతా మోసం తెలంగాణ కాంగ్రెస్ సర్కారుపై ప్రధాని మోడీ విమర్శలు



**-కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం.**
**-పార్టీకి దేశభక్తి లేదని ఆ పార్టీకి తుక్డే తుక్డేగ్యాంగ్అర్బన్'నక్సల్స్ సారధ్యం**
**-తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపైనా ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి


కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి లేదని ఆ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్,అర్బన్ నక్సల్స్ నడుపుతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. ఇప్పుడు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ గతంలో మహాత్మాగాంధీతో సంబంధమున్న పార్టీ కాదన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీలో విద్వేషం అనే దెయ్యం ప్రవేశించింది. అందుకే కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే ఆత్మ తుది శ్వాస విడిచింది. కాంగ్రెస్ నేతలు (రాహుల్ గాంధీని ఉద్దేశించి) విదేశీ పర్యటన సందర్భంగా దేశ వ్యతిరేక అజెండాపై మాట్లాడుతుంటారు. ఇప్పటి కాంగ్రెస్ పార్టీ గణపతి పూజను కూడా ద్వేషిస్తోంది.స్వాతంత్ర్యపోరాటం లో లోకమాన్య తిలక్ నేతృత్వంలో గణపతి వేడుకలు దేశ ఐక్యతా ఉత్సవాలుగా మారాయి. గణపతి వేడుకల్లో అన్నివర్గాల ప్రజలు పాల్గొనేవారు. అందుకే కాంగ్రెస్ పార్టీ గణపతి పూజ పట్ల వ్యతిరేక భావంతో ఉందని ప్రధాని మోడీ మండిపడ్డారు. నేను గణేశ్ పూజ కార్యక్రమానికి వెళ్లాను. దీంతో కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయం నిద్ర లేచింది. గణేశ్ పూజను కూడా వ్యతిరేకించటం మొదలుపెట్టింది. బుజ్జగింపు రాజకీయాల కోసం ఏమైనా చేస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గణపతి బప్పాను కూడా కటకటాల వెనక్కి పంపింది. గణపతికి జరిగిన ఈ అవమానాన్ని చూసి దేశం మొత్తం ఉలిక్కిపడింది. కానీ, ఈ విషయంపై పార్టీ మిత్రపక్షాలు మాత్రం మౌనంగా ఉండటం ఆశ్చర్యంగా ఉంది. కాంగ్రెస్ చేసిన ఈ పాపాలకు మనం ఏకమై సమాధానం చెప్పాలి' అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలను ప్రగతికి దూరంగా ఉంచిందని, కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమాల ద్వారా నిర్లక్ష్యానికి గురైన కళాకారులపై దృష్టి సారించిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. పీ విశ్వకర్మ చౌరవద్వారా,చేతివృత్తుల వారికి రుణాలు, కొత్త యంత్రాలు అందిస్తున్నారు. గత ప్రభుత్వాలు విశ్వకర్మ కళాకారుల స్థితిగతులపై దృష్టి సారిస్తే ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. అయితే, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పురోగతికి అనుమతించలేదు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ప్రధానమంత్రి విశ్వకర్మ చొరవతో ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ వర్గాలు అత్యధికంగా లబ్ధి పొందుతున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. ఏడాది కాలంలో 18 వృత్తులకు చెందిన 20 లక్షల మందికి పైగా విశ్వకర్మ పథకం ద్వారా లబ్ధి పొందారని, 8 లక్షల మందికి పైగా హస్తకళాకారులు నైపుణ్య శిక్షణ పొందారని ప్రధాని మోడీ తెలిపారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, వేల సంవత్సరాల నాటి నైపుణ్యాలను ఉపయోగించుకునే రోడ్‌మ్యాప్ అని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రధాని మోడీ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. విశ్వకర్మ పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఒక పోస్టల్ స్టాంపును కూడా విడుదల చేశారు. గత ప్రభుత్వాలు విశ్వకర్మ కళాకారుల స్థితిగతులపై దృష్టి సారిస్తే ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. అయితే, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పురోగతికి అనుమతించలేదు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ప్రధానమంత్రి విశ్వకర్మ చొరవతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలు అత్యధికంగా లబ్ధి పొందుతున్నాయని ప్రధాని మోడీ తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపైనా ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు మరోవైపు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపైనా ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. రాజకీయాలు, అవినీతి కోసమే కాంగ్రెస్ రైతులను ఉపయోగించుకుందని మోడీ అన్నారు. తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతులను తిప్పించుకుంటోంది. కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల జాగ్రత్త వహించి మరోసారి అవకాశం ఇవ్వకుండా చేయాలని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు.శివసేన యూబీటీ చీఫ్ ఉద్ధవ్ థాకరే పేరు చెప్పకుండానే మహా వికాస్ అఘాడీ మహారాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు సృష్టించి విదర్భ ప్రాంత పత్తి రైతుల సమస్య లను పెంచిందని విమర్శించారు.

# రిటైర్డ్ ఐఏఎస్ ఎమ్ జీ గోపాల్ విజిలెన్స్ కమిషనర్ గా

**-ఆయననివాసంలోకల్సిసన్మానించిన**
**-బ్రాహ్మణ సంఘ నాయకులు**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

తెలంగాణ ప్రభుత్వంచే రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ గా నూతనంగా నియమించబడ్డ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎమ్ జీ గోపాల్ గారిని అయన నివాసం జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్ కాలనీలోఆలూరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన పలువురు బ్రాహ్మణ సంఘ నాయకులు ముంగపతి రావు, వక్కలంక శ్రీనివాసరావు,దడిగం సుధాకర్ శర్మ, ప్రమోద్ కొటారు, సీతారామయ్య చిరువోలు మురళి, ధర్మ తేజ, సాయి శర్మ పలువురు ఆయనని సత్కరించారు.



# పర్యావరణాన్ని విద్యార్థి దశ నుండే కాపాడే విధంగా తీర్చిదిద్దాలి

**-స్కూల్ ఎర్త్ క్లబ్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంపైవ్యాయమటీచర్ లకుశిక్షణ**
**-లీలా లక్ష్మారెడ్డి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు**
**-రెవల్యూషన్ పర్యావరణసంస్థరెండు రోజుల శిక్షణ ముగింపు**




ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

పర్యావరణాన్ని పిల్లలకు విద్యార్థి దశ నుండే కాపాడే విధంగా తీర్చిదిద్దాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకరాలు లీలా లక్షారెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా కడ్తల్ మండల అన్మాస్ పల్లి గ్రామం లోని ది ఎర్త్ సెంటర్ లో రెండు రోజుల పాటు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ సంయుక్తంగా నిర్వహించిన స్కూల్ ఎర్త్ క్లబ్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంవ్యాయామ ఉపాధ్యాయులమూడవ బ్యాచ్ ఓరియన్టేషన్ శుక్రవారం తో ముగిసింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్, కామారెడ్డి , నల్గొండ జిల్లాల వ్యాయామఉపాధ్యాయులు నలగొండ డీఎస్ఒ లక్ష్మీపతి పాల్గొన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ వ్యవస్థాపకులు కార్పోలు లక్ష్మారెడ్డి , అధ్యక్షురాలు లీల లక్ష్మారెడ్డి ల అధ్యక్షతన ఈ రెండు రోజుల ఒరియంటేషన్ కార్యక్రమాల్లో ముఖ్య అతిధిలుగా ప్రొఫెసర్ ఎన్.ఉపేందర్ రెడ్డి ఎస్ఈఆర్ టి, డా.ఎన్.సాయి భాస్కర్ రెడ్డి ప్రఖ్యాత పర్యావరణ శాస్త్రవేత్త, సురేష్ గుప్తా పర్యావరణ ఉద్యమకారులు, ప్రకృతి ప్రేమికులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఫిజికల్ టీచర్లకు మధ్య ఉండే స్నేహభావ బంధాల గురించి, ఒక్కోసారి ఇంట్లో వాళ్ళు టీచర్లు చెప్పిన కూడా విననివాళ్ళు ఫిజికల్ టీచర్ల మాటల్ని వింటారు కాబట్టి, పర్యావరణ ప్రవర్తనలను విద్యార్థి దశ నుండే అవలభించడానికి పిల్లలను ప్రోత్సహించాలని, జీవ వైవిధ్యం, మట్టి మహత్యం, బొగ్గు గొప్పతనం గురించి చక్కగా వివరించారు. సాయంత్రం వేళ రెండుగంటల పాటు అందరినీ నేచర్ వాక్ కి తీసుకెళ్ళి అటవీ ప్రాంతంతో ముడిపడి వున్న జీవవైవిధ్యాన్ని వివరించారు. పర్యావరణ హిత చేనేత వస్త్రాలు, ఈత చాపలు మొదలగు వాటి వాడకాన్ని పెంచేలా అందరు చర్యలు తీసుకోవాలని సూచించారు. డెక్కన్ బర్డ్స్ శాస్త్రవేత్తలు ఎ.సురేఖ, డా.శామ్యూల్ శుకమర్ జీవవైవిధ్యం పై అనేక విషయాలు వివరించారు మనుషులతో సమానంగా ఇతర జీవాలకి కూడా ఈ భూమి మీద సమానహక్కు ఉందని గుర్తుచేశారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సంస్థ యొక్క పధ్నాలుగు సంవత్సరాల ప్రస్థానాన్ని వివరించారు. పర్యావరణాన్ని కాపాడే విధంగా పిల్లలను విద్యార్థి దశనుండే తీర్చిదిద్దాలని వ్యాయామ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేష్ తివారీ విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ తెలంగాణ, సీజీఆర్ పర్యావరణ సంస్థ చేపడుతున్న పర్యావరణ కార్యక్రమాలను అభినందించారు అనంతరం వారి చేతులమీదుగా వ్యాయామ ఉపాధ్యాయులకు సర్టిఫికెట్స్ అందజేశారు. జెఎస్ఆర్అన్నమయ్యమాట్లాడుతూ వేస్ట్ మేనేజ్మెంట్ పైఇంటిలో వ్యర్థాల ను విభజన గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సీజీఆర్ సంస్థ సభ్యులు పర్యావరణ శాస్త్రవేత్త డా. ఉమా మహేశ్వర్ రెడ్డి , సీజీఆర్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్, ప్రోగ్రాం ఆఫీసర్ నగేష్, లక్ష్మీ ప్రసన్న, , ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మామిడి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.